


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 234 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 26 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## విజయసాయి రెడ్డి రాజీనామా..

# రాజ్యసభ చైర్మన్ ఆమోదం..




అమరావతి, జనవరి 25: వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రాజీనామాకు ఆమోదం లభించింది. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ఆయన రాజీనామాను ఆమోదించారు. విజయ సాయి రెడ్డి రాజీనామాను ఆమోదించినట్లు పేర్కొంటూ రాజ్యసభ సెక్రటరీ జనరల్ శనివారం నాడు బులిటెన్ విడుదల చేశారు.

## పోచారం పరిధిలో హైడ్రా కూల్చివేతలు..




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నారపల్లి దివ్యానగర్‌లో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడి లే అవుట్‌లో నివసిస్తున్న ప్రజల ఫిర్యాదు మేరకు.. శనివారం ఈ చర్యలు తీసుకుంది. పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 200 ఎకరాల్లో లే అవుట్లను నల్ల మల్లా రెడ్డి (ఎన్ఎంఆర్) అభివృద్ధి చేసింది. ఇందులో మొత్తం 2200 వరకూ ప్లాట్లు ఉన్నాయి. ఇక్కడ వెయ్యి మందికి పైగా సింగరేణి ఉద్యోగులు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

## అమెజాన్ గిఫ్ట్ కార్డ్ ఇష్యూపై

# పవన్ కల్యాణ్ ఏమన్నారంటే..




అమరావతి: అమెజాన్ గిఫ్ట్ కార్డ్ వినియోగదారులు లేవనెత్తిన కొన్ని ఫిర్యాదులు ఆలస్యంగా తన దృష్టికి వచ్చాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అమెజాన్ వినియోగదారుల గడువు ముగిసిన బహుమతి కార్డ్ బ్యాలెన్స్ వారి ఖాతాల్లోకి పోతుందని గుర్తించామని

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మ అవార్డులు అందించనున్న రాష్ట్రపతి




- మిథున్ చక్రవర్తి, ఉషా ఉతుఫ్‌లకు పద్మభూషణ్
- మూడు విభాగాలలో పద్మ అవార్డులు

గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను ప్రకటించింది. దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో పద్మ అవార్డులు మూడు విభాగాలతో పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేస్తారు. నటి వైజయంతి మాల, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడులను పద్మవిభూషణ్ వరించింది. మిథున్ చక్రవర్తి, ఉషా ఉతుఫ్‌లను పద్మభూషణ్ వరించింది.

## రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది..

# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

- రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయన్న చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నామన్న సీఎం
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించినట్లు వెల్లడి
- పెట్టుబడులకు నెట్‌వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడిందని వ్యాఖ్య
- దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన చంద్రబాబు




అమరావతి: ఏపీకి భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన కొనసాగింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా నాలుగు రోజుల పాటు ఆయన ప్రఖ్యాత కంపెనీల ఈసీఓలు, ఛైర్మన్లతో వరుస భేటీలు నిర్వహించారు. ఈరోజు దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు. దావోస్ పర్యటన విజయవంతమైందన్న సీఎం.. విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతు న్నామన్నారు. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరు ద్ధరించామని పేర్కొన్నారు. త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతు న్నాయని తెలిపారు. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

**నాడు ఐటీ.. నేడు ఏఐ**

తాను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నానని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నానని చెప్పారు. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నానని చెప్పారు. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు, 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారైటనట్లు తెలిపారు. మంత్రులు లోకేష్, భరత్... 33 మీటింగ్స్ లో పాల్గొన్నారని చంద్రబాబు చెప్పారు. అలాగే లోకేశ్ 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్య మంత్రులతో కలిసి అడ్రస్ చేశామని తెలిపారు. మిగతా..2లో

## విజయసాయిరెడ్డి రాజీనామా ఆమోదం




- విజయసాయి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనకడ్
- రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మట్‌లో అందజేయడంతో వెంటనే ఆమోదం
- ఈ మేరకు బులెటిన్ విడుదల చేసిన రాజ్యసభ సెక్రటరీ జనరల్

విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సభ్యత్వానికి చేసిన రాజీనామాను రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి జగదీప్ ధనకడ్ ఆమోదించారు. విజయసాయి తన రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మట్ లో అందజేయడంతో ఆ రాజీనామాను ఉప రాష్ట్రపతి వెంటనే ఆమోదించారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ బులెటిన్ విడుదల చేశారు. కాగా రాజీనామా చేసిన తరువాత విజయసాయి మీడియాతో మాట్లాడుతూ... పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేశానని

## విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల




- రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా
- తన కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారంటూ షర్మిల ఫైర్
- నాయకుడిగా జగన్ ఓడిపోయారని విమర్శ

రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఇదే సమయంలో ఆయనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మిగతా..2లో

# పట్టణాల్లో ప్రజలపై దండయాత్ర




- వ్యాధుల భయంలో ప్రజానీకం
- నియంత్రణ చర్యల గురించి పట్టించుకోని యంత్రాంగం
- పూర్తిస్థాయిలో చిత్తశుద్ధి కరువు
- నిధుల పరిస్థితి అంతంతమాత్రమే

ప్రకాశం : పట్టణాల్లో దోమలు దడపుట్టిస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా కుట్టేస్తున్నాయి. దీంతో జనం వ్యాధుల భయంతో వణికిపోతున్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా జలుబు, జ్వరాలతో జనం అల్లాడుతున్నారు. పారిశుధ్యం అధ్వానంతో దోమల వ్యాప్తికి అనుకూలమైన వాతావరణం ఏర్పడింది. అధికారులు వార్డులు, డివిజన్లలో పర్యటించి నీటి నిల్వలు.. ఇళ్ల మధ్య మురుగు, చెత్తాచెదారం లేకుండా చూడాల్సి ఉంది. అయితే పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు మృగ్యమయ్యాయి.

## గుడ్‌న్యూస్.. తెలంగాణలో

# నేడు నాలుగు పథకాలు ప్రారంభం

- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు.
- రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం
- ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం.
- పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు




హైదరాబాద్, జనవరి 25: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు మిగతా..2లో

## ఫిబ్రవరి 5న

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు



- ఇప్పటికే రెండు మేనిఫెస్టోలు విడుదల చేసిన బీజేపీ
- ప్రజలను ఆప్ మభ్యపెడుతోందన్న అమిత్ షా
- మూడో మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల

ఢిల్లీ : ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీలు శక్తివంచన లేకుండా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునేలా అన్ని పార్టీలు ఆకర్షణీయమైన హామీలను గుప్పిస్తున్నాయి. మిగతా..2లో

## విజయసాయికి గొడ్డలి కలలోకి వచ్చిందేమోనన్న మంత్రి అనిత

- అందుకే భయపడి రాజీనామా చేశారంటూ సెటైర్లు
- అయితే, రాజకీయాల్లో ఉన్నా లేకపోయినా చేసిన తప్పునకు శిక్ష అనుభవించాల్సిందేనన్న మంత్రి



విజయసాయిరెడ్డి రాజీనామాపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఆయనకి గొడ్డలి కలలోకి వచ్చిందేమో.. అందుకే భయపడి రాజీనామా చేసి ఉండొచ్చని సెటైర్లు వేశారు. మిగతా..2లో

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త



- సులభతరం చేసిన మెట్రో రైలు
- ఈవీ జిప్ వాహనాలతో గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని వెల్లడి
- వాహనాలను ప్రారంభించిన మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ నగర మెట్రో ప్రయాణికులకు శుభవార్త. మెట్రోలో ప్రయాణించే వారు స్టేషన్ నుంచి స్టేషన్ నుంచి గమ్యస్థానాలకు చేరుకోవడాన్ని మిగతా..2లో

## కేంద్రం మంజూరు చేసిన

# ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఎలా?

- ఎన్నికలు ఎప్పుడు జరిగినా కరీంనగర్ కార్పోరేషన్‌ను బీజేపీ సొంతం చేసుకుంటుందని ధీమా
- కరీంనగర్ కోసం తాను ఎంతో కష్టపడ్డానన్న బండి సంజయ్



హైదరాబాద్ : కొత్త రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్రమోదీ ఫొటో లేకుంటే ఉచిత బియ్యం ఎందుకు ఇవ్వాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పీఎం ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడతామంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కరీంనగర్ కార్పోరేషన్‌ను బీజేపీ సొంతం చేసుకుంటుందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ బీఆర్ఎస్ నేతలు తనను పిలవలేదన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు తాను నిధులు తీసుకువస్తే... బీఆర్ఎస్ వాళ్లు పనులు ప్రారంభించారని విమర్శించారు. కరీంనగర్ కోసం తాను ఎంత కష్టపడినప్పటికీ ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలువలేదని ఆరోపించారు. మోదీ ప్రభుత్వ అందించిన నిధులతోనే కరీంనగర్ అభివృద్ధి జరిగిందన్నారు. ఈ విషయం ప్రజలకు కూడా అర్థమైందన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

# అమెజాన్ గిఫ్ట్ కార్డ్ ఇష్యూపై పవన్ కల్యాణ్ ఏమన్నారంటే..

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ స్పందించారు. తన ఆఫీసు కూడా గడువు ముగిసిన బహుమతి కార్డ్ల నుంచి కోల్పోయిన బ్యాలెన్స్ల సమస్యను ఎదుర్కొందని చెప్పారు. చాలా మంది వినియోగదారులు కష్టపడి సంపాదించిన డబ్బు ఇలా నష్టపోతున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. 295 మిలియన్లకు పైగా భారతీయులు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను చురుకుగా ఉపయోగిస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. 1 బిలియన్ం గిఫ్ట్ కార్డ్లు అమెజాన్ ఇండియాలోనే కొనుగోలు చేయబడ్డాయన్నారు. ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాలపై మార్గదర్శకాల ప్రకారం, అన్ని లు తప్పనిసరిగా కనీసం ఒక సంవత్సరం చెల్లుబాటును కలిగి ఉండాలని పవన్ కల్యాణ్ తెలిపారు. ఒక సంవత్సరం పాటు ఇన్‌యాక్టివ్‌గా ఉన్నట్లయితే, ఖాతాను ముందస్తు నోటీసు ఇచ్చిన తర్వాత మాత్రమే డియాక్టివేట్ చేయాలని చెప్పారు. బ్యాలెన్స్ మూలానికి తిరిగి చెల్లించబడుతుంది లేదా -లింక్డ్ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుందని అన్నారు. అనవసరమైన నష్టాల నుంచి వినియోగదారులను రక్షించేలా, న్యాయబద్దంగా ఉండేలా చూడాలని అమెజాన్ వంటి ఫ్లాట్ పారాలను కోరుతున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# విజయసాయి రెడ్డి రాజీనామా.. రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం..

వైసీపీ ముఖ్య నాయకుడు విజయసాయి రెడ్డి తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం రాత్రి ఒక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం ఢిల్లీకి వెళ్లి తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌కు ఇచ్చారు. దీంతో విజయసాయి రాజీనామాకు ఆయన ఆమోదం తెలిపారు.

## అసలేం జరిగింది..

విజయసాయి రెడ్డి శుక్రవారం సాయంత్రం వేళ సంచలన ప్రకటన చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా.. తాను రాజకీయాలకు గుడ్ బై చెప్తున్నట్లు ప్రకటించారు. తొలుత ఎంపీ పదవికి రాజీనామా చేసి.. ఆ వెంటనే వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఆయన ప్రకటించినట్లుగానే.. శనివారం రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు విజయసాయి రెడ్డి. ఢిల్లీ నుంచి ఏపీకి వచ్చిన తరువాత వైసీపీకి కూడా రాజీనామా చేయనున్నారు. కాగా, తన నిర్ణయాన్ని వైఎస్ జగన్‌కు సైతం చెప్పినట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. వ్యక్తిగత కారణాలతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని.. ఇందులో ఎవరి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు విజయసాయి రెడ్డి.

# విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తన పిల్లలపై విజయసాయిరెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు. విజయసాయిరెడ్డి వైసీపీని వీడటం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. వీసా రెడ్డి వంటి నాయకులే జగన్ ను వదిలేస్తున్నారంటే... పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు.

# ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

ఈసారి ఎలాగైనా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. ఇప్పటికే బీజేపీ రెండు మేనిఫెస్టోలను విడుదల చేసింది. తాజాగా మూడో మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. సంకల్ప్ పత్ర-3 పేరుతో మూడో మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోవని చెప్పారు. అన్ని హామీలను బీజేపీ నెరవేరుస్తుందని తెలిపారు. అమిత్ షా విడుదల చేసిన మేనిఫెస్టోలో 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ విజన్, కీలక వాగ్దానాలను పొందుపరిచారు. మేనిఫెస్టో అంటే విశ్వతనీయత అని, తాము ఇచ్చినవి ఫేక్ వాగ్దానాలు కావని అమిత్ షా అన్నారు. 1.08 లక్షల మంది ప్రజలు, 62 వేల గ్రూపుల సలహాలు, సూచనలు తీసుకుని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా మేనిఫెస్టోను రూపొందించామని తెలిపారు. ఢిల్లీ ప్రజలను ఆప్ మభ్యపెట్టే ప్రయత్నంచేస్తోందని అమిత్ షా విమర్శించారు. జల్ బోర్డ్ స్కామ్, డీటీసీ స్కామ్, సీసీటీవీ స్కామ్, మెడికల్ టెస్ట్ స్కామ్, ఎక్సైజ్ స్కామ్ వంటి కుంభకోణాల్లో ఆప్ చిక్కుకుందని అన్నారు. ఢిల్లీకి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే బీజేపీని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు.

# పోచారం పరిధిలో హైడ్రా కూల్చివేతలు..

ఎన్ఎంఆర్ 'భద్రత' పేరుతో అభివృద్ధి చేసిన లే అవుట్ల చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించింది. డెవలప్‌మెంట్ ఫండ్ పేరుతో రూ.10.5 కోట్లు ప్లాట్ల యజమానుల నుంచి వసూలు చేసి ఈ గోడ నిర్మించారని.. అనుచరులు రహదారులను మూసేసి లే అవుట్లలోని ప్రజలను బయటకు వెళ్లకుండా నిర్భంధం చేస్తున్నట్లు స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పదుల ఎకరాల ప్రభుత్వ భూమిని లాక్కొని ఎన్ఎంఆర్ కాంపౌండ్ వాల్ నిర్మించారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగింది. రహదారికి అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడను శనివారం ఉదయం బుల్డోజర్లతో కూల్చివేసింది. చట్టపరమైన నిబంధనలను అనుసరించి వేలాది మంది ప్రజలు స్వేచ్ఛగా, అడ్డంకులు లేకుండా సంచరించేందుకు 12 హెవీ డోజర్ల ద్వారా 4 కిలోమీటర్ల కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసింది. ఇతర కాలనీలకు వెళ్లకుండా దివ్యా నగర్ లే అవుట్ చుట్టూ కట్టిన కాంపౌండ్ వాల్?ను హైడ్రా కూల్చివేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దివ్యానగర్ లేఅవుట్లలో నివసిస్తున్న వారిని బయటికి వెళ్లకుండా రహదారులను మూసివేయడం, స్వేచ్ఛగా ప్లాట్లు అమ్ముకునేందుకు లేకుండా యాజమాన్యం వేధిస్తున్నట్లు ఇక్కడి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ మాఫియాను నిర్వహిస్తోందన్న స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో హైడ్రా విచారణ చేపట్టింది. స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు హైడ్రా సమావేశంలో ఆక్రమణల గురించి ధృవీకరించడంతో.. ఈ రోజు రోడ్డుగా అడ్డుగా కట్టిన ఎత్తైన ప్రహరీ గోడను కూలగొట్టింది. దర్యాప్తు పూర్తయిన తర్వాత నిజానిజాల ఆధారంగా సంబంధిత యాజమాన్యంపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చింది.

# విజయసాయిరెడ్డి రాజీనామా ఆమోదం

అన్నారు. ఇక భవిష్యత్తులో రాజకీయాల గురించి మాట్లాడనని, పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపారు. తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా అప్రూవర్‌గా మారలేదని చెప్పిన విజయసాయి వెన్నుపోటు రాజకీయాలు తనకు తెలియవని పేర్కొన్నారు. అదే సమయంలో కేసుల నుంచి బయటపడడానికే తాను రాజీనామా చేశానంటూ వస్తున్న విమర్శలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఎవరి చేతో కేసులు మాఫీ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో తాను లేనని చెప్పారు.

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త

గమ్యస్థానాలకు చేరుకోవడాన్ని సులభతరం చేసింది. కాలుష్యరహిత వాహనాలను మెట్రో స్టేషన్‌తో అనుసంధానం చేసింది. మెట్రో స్టేషన్ నుంచి ఇళ్లు, కార్యాలయం, కాలేజీలకు వెళ్లే వారు తమ సొంత వాహనాలను ఉపయోగించాల్సిన అవసరం లేదని తెలిపింది. ఎలక్ట్రానిక్ వెహికిల్ జిప్ వాహనాలతో తమ గమ్యస్థానాలను చేరుకోవచ్చునని తెలిపింది. ఢిల్లీ తర్వాత దేశంలో రెండో అతిపెద్ద మెట్రో హైదరాబాద్ మెట్రో స్టేషన్. ఉద్యోగం చేసేవారు, స్కూల్స్, కాలేజీకి వెళ్లేవారు, వ్యాపారస్తులు ఎంతోమంది మెట్రో రైలును వినియోగిస్తుంటారు. వీరంతా మెట్రో స్టేషన్‌కు రావడానికి, మెట్రో నుంచి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఆటోలు, క్యాబ్‌లు, సొంత వాహనాలు వినియోగిస్తుంటారు. అయితే తాజాగా మెట్రో కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ఫస్ట్, లాస్ట్ మైల్ కనెక్టివిటీ వద్ద ఈవీ వాహనాలను అందుబాటులో ఉంచాలని మెట్రో నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన వాహనాలను మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మహిళలకు సయోధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. బైక్ నడపడంలోనూ మెళకువలు నేర్పిస్తున్నారు. రద్దీలో వాహనాలు నడపడంపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం ఐదుగురు మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చినట్లు, భవిష్యత్తులో వంద మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సయోధ్య ఫౌండేషన్ మృదులత చెప్పారు.

# విజయసాయికి గొడ్డలి కలలోకి వచ్చిందేమోనన్న మంత్రి అనిత



అయితే, రాజకీయాల్లో ఉన్నా లేకపోయినా చేసిన తప్పునకు శిక్ష అనుభవించాల్సిందేనని అని తెలిపారు. కాగా, ఈరోజు విశాఖ జువైనల్ హోమ్‌ను సందర్శించిన మంత్రి అనిత.. పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. దీన్ని ఎవరో గుర్తుచేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీపై ఆమె తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లు అబద్ధాలతో గడిపేశారని.. ఇప్పుడు కూడా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇక దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్... రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేదని వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై కూడా అనిత స్పందించారు. గత ఐదేళ్లలో దావోస్‌లో నాలుగుసార్లు సమ్మిట్ జరిగితే ఒక్కసారి మాత్రమే వెళ్లొచ్చారని మాజీ సీఎం జగన్‌ను విమర్శించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, పెట్టుబడులు రావడం లేదంటూ మాజీ మంత్రి రోజా చేసిన విమర్శలపైనా అనిత ఘాటుగా స్పందించారు. ఒకవేళ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తే.. వైసీపీ వాళ్లు ఈ 7 నెలల్లో రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు.

# గుడ్‌న్యూస్.. తెలంగాణలో రేపే నాలుగు పథకాలు ప్రారంభం

మొదటి పేజి తరువాయి



ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది. ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు.

## విజయసాయి రాజకీయ సన్యాసంపై చంద్రబాబు ఏమన్నారంటే

## కొత్త రేషన్ కార్డులు

తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. జనవరి 26న కొత్త రేషన్ కార్డులను అర్హులకు జారీ చేయనుంది సర్కార్. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్.

## రైతు భరోసా

ఈనెల 26 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కింద ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది. ఇందుకోసం ఈనెల 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు.. సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు. ఈనెల 26న అంటే రేపు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా జనవరి 26 నుంచి మొదలు కానుంది.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం..

గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.72 లక్షల దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు 7.80 లక్షల దరఖాస్తుల ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన దరఖాస్తుల పరిశీలనకు మరో వారం రోజు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం పలు విడతల్లో రూ.5 లక్షలు ఇవ్వనుంది తెలంగాణ సర్కార్.

# రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది.. పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించామన్నారు. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టామని సీఎం తెలిపారు.

## పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈ సారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హోల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రం గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్

భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుధీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే. సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ... 2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు... ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు. 2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

## విధ్వంసం నుంచి వికాశం వరకూ


ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానిఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

## వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు తమను విమర్శిస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని చంద్రబాబు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉందన్నారు. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారని సీఎం గుర్తు చేశారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారని దుయ్యబట్టారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పట్టణాల్లో ప్రజలపై దండయాత్ర

మొదటి పేజి తరువాయి




ఫాగింగ్, ఆయిల్‌బాల్స్ వంటి నియంత్రణ పనులు చేపట్టడం లేదు. అన్నిచోట్లా పాలకవర్గాలు ఉన్నా దోమల నివారణపై మాట్లాడే వారు కరువయ్యారు. ఒకపక్క దోమల నిర్మూలనకు, పారిశుధ్యం మెరుగునకు ఉపక్రమించాలని ప్రభుత్వం ఆదేశించినా ఆ స్థాయిలో మునిసిపాలిటీలలో కదలిక కరువైంది. ఒంగోలు, కార్పొరేషన్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బోబోయ్ దోమలు.. ఇదీ ప్రస్తుతం జిల్లాలోని పట్టణాల్లో జనం ఆందోళన. పారిశుధ్యం అధ్వానంతో అందరికీ నిద్రలేకుండా చేస్తున్నాయి. అలాగే వ్యాధుల భయం వెంటాడుతోంది. దోమకాటు నుంచి తప్పించుకొనేందుకు ప్రజలు లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఒంగోలు నగరంలో లక్షకుపైగా గృహాల్లో 3లక్షలపైనే జనాభా ఉన్నారు. ఇకపోతే ఫుట్‌పాత్‌లపై జీవించేవారు, ఇతర ప్రాంతాల నుంచి రోజువారీ పనుల కోసం నగరానికి వచ్చేవారు వేలల్లోనే ఉంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా వారి రోజువారీ ఖర్చులతోపాటు కచ్చితంగా దోమల నియంత్ర ణకు రోజుకు సగటున రూ.20 నుంచి రూ.30 వరకూ ఖర్చు చేస్తున్నారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, చీమకుర్తి పట్టణాల్లో 1.43లక్షల మంది వరకు నివసి స్తున్నారు. ఇటీవల పగలు, రేయి తేడా లేకుండా దోమలు దాడి చేస్తున్నాయి. వాటి నియంత్రణ టార్టాయిస్, జెట్, స్లీప్‌వెల్, గుడ్‌నైట్, మస్కిటో బ్యాట్‌లు ఇలా రకరకాలు ఆయుధాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కో ఇంటికి తెలియకుండానే నెలకు రూ.500 నుంచి రూ.800ల వరకు ఖర్చు చేస్తున్నారనడంలో సందేహం లేదు. ప్రజారోగ్యం మెరుగు కోసం మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు లక్షలు ఖర్చుచేస్తున్నామని చెబుతున్నా నగరవాసులకు ఎటువంటి ప్రయోజనం కలగడం లేదు.

## పట్టణాలు కంపుకొడుతున్నాయ్!

పట్టణాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులు నిర్వహించడంతోపాటు వ్యాధులు అ?ధికంగా వ్యాప్తి చెందే ప్రాంతాలను గుర్తించిపరిశుభ్రతపై జనానికి అవగాహన కల్పించాలి. కాలువల్లో మురుగు తొలగించాలి. తడి చెత్త నిల్వ లేకుండా చూడాలి. ఖాళీ ప్రదేశాలలో, కాలువల్లో మురుగునీటిపై ఉండే దోమలను లార్వా దశలోనే అంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో గంభూషియా చేపలను వదలాలి. దోమలను నియంత్రించేందుకు అబెట్, పైరిత్రిమ్, మలాథియన్‌తో స్ప్రే, మలాథియన్ ద్రావణంతో ఫాగింగ్ చేయాలి. వాటితోపాటు ప్రతి వీధిలోనూ చెత్తను తొలగించిన అనంతరం బ్లీచింగ్ చల్లి పరిశుభ్రమైన వాతావరణం కనిపించేలా చూడాలి. కానీ ఇలాంటి పరిస్థితి జిల్లాలోని ఏ పట్టణంలోనూ కనిపించడం లేదు. మురుగునీటి కుంటలలో గంభూషియా చేపలు, ఆయిల్ బాల్స్ వదలడం, డీడీటీ స్ప్రేయింగ్ చేయడం మచ్చుకైనా కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## ముందస్తు చర్యలేవి?

ఖాళీ ప్రదేశాల్లో ఎక్కువగా మురికినీరు నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో పారిశుధ్యం లోపించింది. ఆ స్థలాల్లోని మురికినీరు గురించి పట్టించుకుంటే కొంతవరకు సమస్యను అధిగమించవచ్చు. గతంలో ప్రైవేటు స్థలాల యజమానులకు నోటీసులు జారీచేయడం, ఎంతకీ స్పందించకపోతే జరిమానా విధించడం వంటివి చేపట్టేవారు. అయితే ప్రస్తుతం వాటి గురించి పట్టించుకోకపోవడంతోయజమానులు సైతం వాటిపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫాగింగ్ ద్వారా దోమలు అదుపునకు కృషిచేస్తున్నామని అధికారుల చెబుతున్నా దోమలు మాత్రం అదుపులోకి రావడం లేదంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు.ప్రజారోగ్య విభాగం పనితీరు రోడ్డు మీద సున్నం లాగానే ఉందని వాఖ్యానిస్తున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా శాశ్వత పరిష్కారంచూపాలని పట్టణవాసులు కోరుతున్నారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
ఆదివారం - 26 - జనవరి - 2025

# భవిత మార్చే ఓటు.. ప్రజల చేతిలో ఆయుధం




రణస్థలం (కదిలించే వార్త) జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే (ఎన్ ఈ ఆర్) ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం తేది జనవరి 25,2025 జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని రణస్థలం మండల తహసిల్దార్ ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎచ్చర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్థంభం ఓటని, భారత దేశ పౌరులుగా మరియు ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆఫీస్ నుండి ర్యాలీ నిర్వహించడం తో పాటు జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొవ్వాడ ఎస్ డి సి ఎంపీడీవో ఈశ్వరరావు, లంక శ్యామల , పీసిని జగన్నాథం, బానోజీ నాయుడు, గొర్లె సాయినాయుడు,లంక ప్రభాకర్ ,రౌతు శ్రీనివాసరావు, ముక్కు ఆదినారాయణ,మండల నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది

## ట్రిపుల్ ఐటి పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 25:ఇడుపులపాయ ఆర్కే ర్యాలీ క్యాంపస్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 6 ,8 మరియు 14 సిబ్బంది సంయుక్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవాన్ని భారతదేశం అంతటా నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటి పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి పౌరునికి వజ్రాయుధం లాంటిదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా నమోదు చేసుకోవాలని తెలిపారు సమాజానికి మంచి చేసే ప్రజా ప్రతినిదులను ఎన్నుకోవాలని అన్నారు ప్రతి భారతీయుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మాస్ క్లీనింగ్ చేసి క్యాంప్ క్యాంపస్ ఆవరణం అంతట శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె దీప్తి ,ప్రోగ్రాం ఆఫీసర్లు తిరుపతి రెడ్డి, అపర్ణ, కోనప్ప విశ్వనాథరెడ్డి ,ఇందుమతి, అనిల్ కుమార్ రెడ్డి, విద్యార్థులు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# సామాజిక సేవలకు ప్రతిరూపం వాసవి క్లబ్




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 25:వాసవి క్లబ్ సామాజిక సేవలకు ప్రతిరూపమని క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి రొట్టెల వినోద్ కుమార్, ,మిట్టా మహేశ్వర గుప్తా, మెంటా హరిశంకర్ లు తెలిపారు. పులివెందుల పట్టణంల పరిధిలోని శ్రీ కన్యాకా పరమేశ్వరిదేవి ఆలయంలో వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం నిరుపేదలకు నిత్యావసరాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో పేదలను గుర్తించడం, వారిని ఆదుకునే దిశగా సేవలందించడం క్లబ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. పులివెందుల పట్టణములో మూడు కుటుంబాలను నిరుపేదలుగా ఎంపిక చేశామన్నారు. వీరికి ఏడాది పొడవునా ప్రతినెల నిత్యవసర సరుకులను చేస్తామని వారు వెల్లడించారు. 1961 అక్టోబర్ ఒకటో తేదీన హైదరాబాదులో కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వాసవి క్లబ్ ను స్థాపించారన్నారు. మొదట 11 మంది సభ్యులతో ప్రారంభమైన వాసవి క్లబ్ 2008 డిసెంబరులో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 1800 క్లబ్ లు, అలాగే 93 వేల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా ను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవలకు అంకితమవుతామని తెలిపారు.



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి వీరిచే ప్రమాణ స్వీకారం చేయించిన డిస్టిక్ వి 206 ఏ గవర్నర్ ముచ్చర్ల రాధాకృష్ణమూర్తి, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అనుమల వేణుగోపాల్, క్యాబినెట్ కోశాధికారి పబ్బతి గోపాల్, డిస్టిక్ వైస్ గవర్నర్ పెండ్యాల విజయకుమార్, వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్, పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాసులు, వాసవి క్లబ్ స్టార్టెడ్ అధ్యక్షులు మాలపాటి విజయకుమార్, కొప్పరపు రాజేంద్రప్రసాద్, సి ఎం ఆర్ పద్మనాభయ్య, పబ్బతి దక్షిణామూర్తి, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ దినేష్ కుమార్, పట్టాభి రామయ్య, రీజనల్ చైర్ పర్సన్ నాగభూషణం, జోన్ చైర్ పర్సన్ మహేంద్ర బాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టా శ్రీహరి, కాంబోజి గంగాధర, కామిశెట్టి త్రివేణి కుమార్, మేడా రమణయ్య, మేడా హరిచంద్రప్రసాద్, దుద్దె పుల్లయ్య, మిట్ట రామ్మోహన్, పెనుజూరు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

## వైద్యాధికారి డాక్టర్: శాంత కుమార్



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 25: పులివెందుల బాకరాపురం వైద్యాధికారి డాక్టర్: శాంత కుమార్ ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య. మహాత్మా జ్యోతిబాపూలే వెనుకు బడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లోని బాలికలకు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా,బోదకాలు మెదడువాపు వ్యాధి వంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్: శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుంది. డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి14 రోజులలో రావచ్చు.ఇది ఆడ ఈడీస్ దోమ ద్వారా కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈడీస్ దోమ పైన తెల్లని చారులు ఉంటాయి దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. మెదడువాపు ఇది కూడా ఒక వైరస్ వలన కలిగే వ్యాధి వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిన క్యూలెక్స్ దోమ కాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది 2 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు ఈ వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువ. దోమ కాటుకు గురైన నాలుగు నుండి ఆరు రోజులకు లక్షణాలు కనిపిస్తాయి. బోధ వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ,తీవ్రమైన శారీరిక తద్వారా మానసిక ఇబ్బందులను కలుగజేస్తుంది. ముందుగా ఇది జ్వరంతో మొదలై లింఫ్ గ్రంధులు వాచి సంకల్లో గజ్జల్లో బిళ్ళలు కట్టడంతో మొదలై క్రమేనా అవయవాల వాపునకు దారితీస్తుంది. చికెన్ గున్యా వైరస్ తో ఇన్ఫిక్ట్ అయిన ఈడీస్ దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుంది. ఈ వైరస్ ఉన్న ఈడీస్ దోమ కుట్టిన 3 నుండి 12 రోజుల లోపల చికెన్ గున్యా జ్వరం వస్తుంది. అని పై వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, సురేష్ ఆరోగ్య కార్యకర్తలు ప్రేమలత, సావిత్రి ఆశా కార్యకర్త సావిత్రి. ప్రిన్సిపాల్ హరిత, సుష్మ పాల్గొన్నారు.

# లింగాల హైస్కూలు విద్యార్థులకు వైద్య పరీక్షలు

## రాష్ట్రీయ బాలఆరోగ్యపథకం విద్యార్థులకు వరం

## లింగాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాషిణి



లింగాల (కదిలించే వార్త) జనవరి 25: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా చేపట్టిన రాష్ట్రీయ బాలఆరోగ్యకార్యక్రమం ప్రభుత్వ పాఠశాల పేదవిద్యార్థులకు ఒకవరం లాంటిదని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల అన్నిపాఠశాలల్లో ఉన్న విద్యార్థులందరికీ సంపూర్ణ, సమగ్ర వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి ఉన్న సూక్ష్మ, స్థూల ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి, వైద్యచికిత్సలు నిర్వహించి, ప్రమాదకర వ్యాధులను నివారించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని లింగాల ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాషిణి పేర్కొన్నారు.రాష్ట్రీయ బాలఆరోగ్య పథకంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రీయ బాల ఆరోగ్యకార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల ఎత్తు, బరువు, కంటి చూపు, రక్తహీనత ఇతర అనారోగ్య సమస్యలను గుర్తించి, నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ రెడ్డి, వికలాంగుల విద్యాసహాయకులు రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, షరీఫ్, వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేవూరి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.

## పరకాల ను ధ్వంసం చేసిందే చల్లా ధర్మారెడ్డి.

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్.

పరకాల (కదిలించే వార్త) జనవరి 25: ఎంతో ప్రాముఖ్యం కలిగిన పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ఇసుక, మొరం దందాలు చేసి దోచుకుని, దాచుకున్న వ్యక్తే పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పరకాల బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శవయాత్ర , దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏనాడు పరకాల



అభివృద్ధిపై దృష్టి పెట్టని ధర్మారెడ్డి తన సొంత కాంట్రాక్టుల కోసం ప్రతి గ్రామంలో ఇసుక, మొరం దందా నడిపారని విమర్శించారు. పట్టణంలో కనీసం మూడు దళిత కాలనీలను అభివృద్ధి చేయలేదని వాటికి సీసీ రోడ్లు, సైడ్ కాలువలు కూడా నిర్మించలేదని తెలిపారు. శిలాఫలకాల ధ్వంసం చేసే చరిత్ర ధర్మారెడ్డి దేనని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన పరకాల పట్టణాన్ని జిల్లాల పునర్విభజన సమయంలో పరకాలను జిల్లా కేంద్రం చేయకుండా, ప్రజల వినతులను ఏమాత్రం పట్టించుకోకుండా జిల్లాల పునర్విభజన చేసే సమయంలో విహారయాత్రకు వెళ్లిన వ్యక్తి చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. గత పది ఏళ్ల పరిపాలనలో ఏ ఒక్క వ్యక్తికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని తెలిపారు. పరకాలను వ్యాపార, వాణిజ్య పరంగా దెబ్బతీసిందే ధర్మారెడ్డి అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ, బండి రాణి సదానందం, మార్క ఉమ రఘుపతి, నల్లెళ్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, మడికొండ సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఒంటేర్ రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, చిన్నల గొనాద్, దార్న వేణుగోపాల్, ఒంటెరు, శ్రవణ్, పబ్బ శ్రీనివాస్, మెరుగు శ్రీశైలం, దుబాసి వెంకట స్వామి, ఎండి జాఫర్ రిజివి,ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి,బుర్ర రాజమౌళి, పోరండ్ల వేణు,గడ్డం శివ,లక్కం వసంత శంకర్,దాసరి భిక్షపతి, మంద నాగరాజు,ఎండి అలీ,బండారి కృష్ణ,వెలదండి సురేష్,అల్లం రఘునారాయణ, నలబోల కృష్ణయ్య,ఇనుగాల రమేష్,పసుల విజయ,భద్రయ్య, కోమల,షఫీ,మచ్చ సుమన్,ఆలేటి రాజు,బొచ్చు బాబు,గోవిందా సురేష్,బొచ్చు రవి,గొట్టే రమేష్,ఉడుత సంపత్ కుంకుమేశ్వర అలయకమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి,బూత్ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్"

## ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలి...

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి...

## పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లలోని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లు







కడప (కదిలించే వార్త) జనవరి 25: ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి విజయ జ్యోతి ,పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి,జిల్లాలోని అన్నీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లు కూటమి ప్రభుత్వాన్ని టీడీపీజనసేనబీజేపీ డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు థాలీ భజావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ప్లేట్లు - స్పూన్లతో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో , కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి,పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 227 రోజులు. 12-06-2024 నుండి 25-01-2025 ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు. బాబు షూరిటీ.... భవిష్యత్తు గ్యారంటీ అని... బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మూలన పెట్టారన్నారు. (1) యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 రూపాయలు నిరుద్యోగ భృతి, (2) స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇస్తా మని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. (3) ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, (4) ప్రతి మహిళకు(వయస్సు 18-59) నెలకు రూ.1500 రూపాయలు, (5) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పారు కానీ ఆచరణలో మాత్రం (6) ఉచిత గ్యాస్ సిలిండర్ ఒకటి మాత్రం ఇచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులు అర్థాంతరంగా చదువులకు దూరం అవుతున్నారని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని విజయ జ్యోతి మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే దాదాపు రూ.4000 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు మాత్రమే కాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి నాయకులు నమ్మించి నట్టేట ముంచారని విజయ జ్యోతి అన్నారు. 12వ పిఆర్సి వేయకపోవడం న్యాయమా? అని ప్రశ్నించారు. ఏ పెన్షన్ స్కీము ఉందో ఉద్యోగులకు అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు ప్రభుత్వ నిర్ణయం ఏమిటో కూడా చెప్పడం లేదని తెలిపారు. ఉద్యోగులకు ప్రభుత్వ బకాయిలు రూ.26,000 కోట్లు ఉంటే రూ.1300 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. సంక్రాంతి ముగిసి వారమైన నిధులు విడుదల చేయలేదని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో 40 సంవత్సరాల అనుభవం ఉందని, నాలుగో సారి ముఖ్యమంత్రి అయ్యానని, 1995 నుండి దావోస్ కి వెళుతున్నానని గొప్పలు చెప్పుకున్న చంద్రబాబు ఆంధ్ర ప్రదేశ్ కు ఒక్క పెట్టుబడి కూడా ఆకర్షించలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, గత ప్రభుత్వం అమలు చేసిన కొన్ని పథకాలు అమలు చేయడం మినహా కూటమి ప్రభుత్వం కొత్తగా ఒక్క పథకం కూడా అమలు చేయలేదు.కూటమినేతలకు వచ్చిన సూచనలు, వినతులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్, జనవాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్లైన్లో వచ్చిన సూచనలు అన్ని క్రోడీకరించి ప్రజా మేనిఫెస్టో తయారుచేము అని చెప్పుకుంటున్న కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూటమినేతలను డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు ధ్రువ కుమార్ రెడ్డి పులివెందుల, శివ మోహన్ రెడ్డి జమ్ములమడుగు, ఇర్ఫాన్ భాష ప్రొద్దుటూరు, అశోక్ రెడ్డి కమలాపురం, అబ్దుల్ సత్తార్, మామిళ్ళ బాబు, మైనుద్దీన్ మూరతోటి విజయకుమార్, మహబూబ్ బాషా మాస్ నంది మండలం శ్యామలమ్మ, గౌస్ పీర్, కదిరి ప్రసాద్ గౌడ్, కుళ్లాయప్ప, రఫీఖ్ ఖాన్, హమీద్, పిడి సంజయకాంత, ఆసిఫ్ ఖాన్, హరిప్రసాద్, జహ్వార్, కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థుల సందర్శన.

## జేఎన్టీయూ ఈ సి ఈ విద్యార్థులు యూ సీ ఐపీఎల్ సందర్శన




వేముల (కదిలించే వార్త) జనవరి 25: పులివెందుల జేఎన్టీయూ కళాశాల నుండి ఈ సి ఈ విద్యార్థులు శనివారం వేముల మండలం తుమ్మలపల్లి యు సి ఐ ఎల్ ను సందర్శించారు: ఈ కార్యక్రమాల్లో భాగంగా 70వ డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్ కింద యూసీఐఎల్ తుమ్మలపల్లె యూనిట్లో ఏర్పాటు చేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థుల సందర్శన. ఇప్పటి వరకు, 550 మంది విద్యార్థులు అత్యంత అధునాతన మైనింగ్ మరియు ఖనిజ ధాతువు ప్రాసెసింగ్ పద్ధతులను చూశారు. 70 సంవత్సరాల స్థాపనలో డి ఏ ఈ మరియు యూ సి ఐ ఎల్ యొక్క అనేక కార్యక్రమాల గురించి సమాచారాన్ని అందించడం ద్వారా ప్రోగ్రామ్ యొక్క యాంకరింగ్ శ్రీ విపిన్ కుమార్ శర్మ, అదల్ . సూపడిట్ మిల్ మరియు అంజద్ అలీ ,అడల్ సూపడిట్ జియాలజి ద్వారా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ సుమన్ సర్కార్, జి ఎమ్ఎం మిల్ హెచ్ ఓ డి మరియు శ్రీ కిషోర్ భగత్, డి జి యం మెయిన్ హెచ్ ఓ డి . వారు అణుశక్తి ప్రయోజనాలు, సురక్షిత శక్తి ఉత్పత్తి వైపు విద్యార్థులను ప్రేరేపించారు మరియు యు సి ఐ ఎల్ యొక్క అన్ని యూనిట్లు మరియు మైనింగ్ యొక్క ముఖ్య అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. పులివెందులలోని జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్‌లు, విద్యార్థులకు డీఏఈ మెమెంటో, సమాచార బ్రోచర్‌లను పంపిణీ చేశారు. శ్రీ కె. లక్ష్మీ రంగయ్య, చీఫ్ సప్‌డిట్.ఇన్స్ట్రుమెంటేషన్ రోజువారీ కార్యకలాపాలు, మైనింగ్ మరియు ధాతువు ప్రాసెసింగ్‌లో ఎలక్ట్రానిక్స్ యొక్క అనేక అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. యురేనియం ధాతువు తవ్వకం మరియు మిల్లులో అనేక పరికరాలు మరియు యంత్రాల సహాయంతో తదుపరి ప్రాసెసింగ్ గురించి ప్రాథమిక వివరాలను తెలుసుకున్నందుకు విద్యార్థులు చాలా సంతోషించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమం మరియు వర్క్‌షాప్ ఏర్పాట్లలో సహకరించినందుకు మేనేజ్‌మెంట్‌కు ప్రొఫెసర్ కె.శివ చంద్ర మరియు ప్రొఫెసర్ బి.వి.సౌజన్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.రాజేష్, సోంజోయ్ ఛటర్జీ, వాసుదేవ్ రెడ్డి, జె.నాగేశ్వరావు, బి.వి.సుధాకర్, ఎస్.విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.




# డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 25: 36వ జాతీయ రహదారి భద్రత ఉత్సవాల సందర్భంగా పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలలో శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ టూ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో హెల్మెట్ కు తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడాలని, వాహనదారులు వారి వాహనాలకు సంబంధించిన రికార్డులు దగ్గర ఉంచుకోవాలని, ట్రాఫిక్ ఏమనిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చునని లయోలా కాలేజీ విద్యార్థులకు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ హాజీవలి, లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు, మోటార్ వెహికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ అమెనిటీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 25: పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు హౌసింగ్ డి. ఈ.రమణారెడ్డి తో కలిసి జగనన్న హౌసింగ్ కాలని నందు జరుగుతున్న ఇంటి నిర్మాణాలపై వార్డు సచివాలయ అమెనిటీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలనీ యందలి ప్లాట్ నెంబరు 1 నుండి ప్లాట్ నెంబరు 4520 వరకు మరియు ప్లాట్ నెంబరు 6144 నుండి ప్లాట్ నెంబరు 6976 వరకుగల ప్లాట్లను గతంలో రాక్రీట్ సంస్థకు ఇవ్వడం జరిగినది కానీ సదరు నిర్మాణ సంస్థ తో ఇంటి నిర్మాణ ఒప్పంద కాలపరిమితి పూర్తి అయినందున పై తెలిపిన ప్లాట్ నెంబర్ల యజమానులు రాక్రీట్ సంస్థ ఇప్పటి వరకు నిర్మించగా మిగిలిన ఇంటి నిర్మాణ పనులను ప్లాట్ ఓనర్లు తమ స్వంత ఖర్చులతో ఇంటి నిర్మాణము పూర్తి చేసుకున్న యెడల సదరు మొత్తమును ఇంటి యజమాని బ్యాంకి ఖాతా నందు జమ చేయబడునని తెలయ జేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# జాతీయ ఓటర్ల దినోత్సవం

## ప్రతి భారతీయ యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



తొండూరు (కదిలించే వార్త) జనవరి 25: తొండూరులోని ఎస్పీఎఫ్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం అని 1950 జనవరి 25వ తారీఖున జాతీయ ఎలక్షన్ కమిషన్ ఏర్పడిన సందర్భంగా ప్రతి ఏడాది జనవరి 25వ తారీఖున జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటామని 18 సంవత్సరాల నిండిన ప్రతి భారతీయ యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకొని స్వతంత్ర భారతదేశ మనకు ఇచ్చిన రాజ్యాంగ హక్కుగా భావించాలని ఓటు హక్కు విశిష్టత ప్రాముఖ్యత విధి విధానం ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఓటు హక్కు కీలకమని అలాగే ఓటు వేయడం పౌరుని యొక్క హక్కే కాకుండా బాధ్యత కూడా అని ఓటు హక్కుకు సమానమైనది ఏదీ లేదని నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే ధీమాయే జాతీయ ఓటర్ల దినోత్సవం అని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బాలసముద్రం పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఓటర్ దినోత్సవంకార్యక్రమం .



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 25: రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క నియోజకవర్గంలో ప్రతి ఒక్క మండలంలో ప్రతి యొక్క పంచాయతీలలో ఉన్నటువంటి బూతులో ఓటర్ దినోత్సవం కార్యక్రమం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు తనకల్లు మండలం బాలసముద్రం పంచాయతీలో మూడు బూతుల్లో సచివాలయం సిబ్బంది తెదేపా, జనసేన నాయకులు ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్స్ సోంపాల్యం నాగభూషణం, శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ,ఎంపీటీసీ అమర్, విఆర్ఓ నజీర్,ఇంజినీరింగ్ అసిస్టెంట్ లోకేష్,మహిళా పోలీస్ తరనా,అంగన్వాడీ టీచర్ మరియు నరసింహులు, కృష్ణారెడ్డి,మౌలాలి సాబ్, శివ,స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు



## ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి విశ్వవిందు పరిషత్ బజరంగ్ దళసభ్యులు వినతి పత్రం



కదిరి పట్టణం (కదిలించే వార్త) జనవరి 25: ఖాద్రి నరసింహస్వామి వారి భృగుతీర్థం అనగా( కోనేరు )చాలా రోజులుగా నిరుపయోగంగా పడి ఉంది ప్రజలకు, శ్రీవారి భక్తులకు భృగుతీర్థం అందుబాటులో లేకపోవడం వలన మా యొక్క విశ్వాసము మరియు మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఈ విషయమై చాలా సందర్భాలలో తమరికి తెలియజేయడం జరిగింది. ఈ విషయమై గత డిసెంబర్ నెల 17వ తేదీ 2024వ సంవత్సరం నాడు జరిగిన సమావేశంలో తమరే 10 నుండి 15 రోజులలో మరమ్మత్తు పనులు మొదలవుతాయి అని తెలియజేయడం జరిగింది, అయినా ఇప్పటికీ ఒక నెల దాటినా కూడా పనులు మొదలవలేదు. ఈ క్షేత్రంలో మరో 45 రోజులలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు మొదలవుతున్నాయి, బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వస్తారు. ఇప్పటికీ కోనేరు పనులు అలాగే ఉన్నందువలన, రాబోయే ఐదు రోజులలో కోనేరు పనులను మొదలుపెట్టి మరమ్మత్తులను పూర్తి చేయవలసిందిగా మనవి. లేనియెడల ఐదు రోజుల తర్వాత భక్తులందరూ కలిసి తమరి కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగ్ దళ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.

## వేంపల్లెలో అవోపా ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 25: వేంపల్లె ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మరియు అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో జనవరి 26వ తేది గణతంత్ర దినోత్సవం సందర్భంగా తల్లిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల పాఠశాలలో గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత భారత రాజ్యాంగము మరియు భారత జాతీయ జెండా విశిష్టత అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించామని అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్, మహిళా విభాగ్ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తేదీని ప్రతి సంవత్సరం మనము గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని తల్లిశెట్టి శేషమ్మ జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో చదువుతున్న 8,9 తరగతుల అమ్మాయిలకు శనివారం వక్తృత్వ పోటీలు నిర్వహించామన్నారు. ఇందులో గెలుపొందిన ప్రథమ విజేతగా జాహ్నవి,ద్వితీయ విజేతగా భావన,తృతీయ విజేతగా పూజ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ వక్తృత్వ పోటీలకు గాను ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను బైరిశెట్టి నాగలక్ష్మీ,బైరిశెట్టి లక్ష్మీ సింధూరి బహుమతులు ప్రధానం చేశారని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిలో 5 మందికి ఎలక్ట్రానిక్స్ వారు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవోపా మరియు అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిటెక్ కు చిత్రపటం బహూకరణ



వేంపల్లె . (కదిలించే వార్త) జనవరి 25: పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి మైనార్టీ నేతలు కలిసి ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. శనివారం వేంపల్లె మండల మైనార్టీ కార్యదర్శి సయ్యద్ పీరా సాహెబ్ తన అనుచరులతో కలిసి పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే వేంపల్లెలో ఉన్న మైనార్టీ సమస్యలను కూడ బిటెక్ దృష్టికి తీసుకెళ్లారు. వేంపల్లె గ్రామంలోని ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు మంజూరు చేయించాలని కోరారు. అనంతరం బిటెక్ ను శాలువాతో సత్కరించి బిటెక్ కు చెందిన చిత్ర పటాన్ని అందజేశారు. ముస్లిం మైనార్టీ నాయకుల అభిమానాన్ని తాను మరిచి పోనని కాబట్టి ప్రభుత్వం పథకాలను అర్హులైన ముస్లిం మైనార్టీలు అందరికి మంజూరు చేయించడం జరుగుతుందని చెప్పారు. వేంపల్లెలోని ముస్లిం మైనార్టీలు టీడీపీ పార్టీకి మద్దతు ఇచ్చే విధంగా పని చేయాలని కోరారు.

## చిత్ర లేఖనం పోటిల్లో విద్యార్థులు ప్రతిభ



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 25: చిత్ర లేఖనం పోటిల్లో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు హెచ్ఎం శివ మునెమ్మ, డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్ లు తెలిపారు. శనివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటిలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన రామ చరణ్, ధనుంజయ్, హమీద్, భువనేశ్వర్, ఫాజిల్, శివనందులు ప్రతిభ చూపినట్లు చెప్పారు. చిత్ర లేఖనంలో విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించడం సంతోషకరమని చెప్పారు. చిత్ర లేఖనంలో ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎం శివ మునెమ్మ అభినందించారు.

గమనిక - ఫోటో - చిత్ర లేఖనంలో ప్రతిభ చూపిన విద్యార్థులతో డ్రాయింగ్ మాస్టర్ సురేష్

## కదిరి నుండి పులివెందుల మీదుగా శ్రీశైలం ఆర్టీసీ బస్ సర్వీస్

పులివెందుల (కదిలించే వార్త) జనవరి 25: అనంతపురం జిల్లా కదిరి నుండి పులివెందుల మీదుగా శ్రీశైలం ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందని కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మైనుద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



### మాఘమాసం సందర్భంగా

కదిరి నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు శుక్రవారము నుండి ప్రారంభమైనది. కదిరి నుండి రాత్రి 7.30 గం.కు బయలుదేరి పులివెందుల, తాడిపత్రి, నంద్యాల, ఆత్మకూరు, దోర్నాల మీదుగా శ్రీశైలంకు ఉదయం 07.00 గం.కు చేరుతుంది. తిరిగి శ్రీశైలం లో రాత్రి 07.30 గం.కు బయలుదేరి అదే మార్గంలో కదిరికి ఉదయం 07.00 గం.కు చేరుకుంటుంది. ఈ సర్వీసుకు ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యము కల్పించబడినది. కదిరి మరియు చుట్టూ ప్రక్కల ప్రాంతవాసులు ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలియజేసారు.

## పి వి కే ఐ టి లో ముగిసిన రెండు రోజుల సాంకేతిక సదస్సు



అనంతపురం రూరల్, (కదిలించే వార్త) జనవరి 25: పి.వి.కే.కే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జనవరి 23, 24, 2025 తేదీలలో ఆప్టిట్యూడ్ లాజికల్ రీజనింగ్ స్కిల్స్ పై రెండు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌కి ఐకేర్ అకాడమీ ఫౌండర్ ఎం.దుర్గా నాగేష్, టెక్నికల్ అసోసియేట్ గురుదత్ ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ ప్రధానంగా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు దోహదపడే అంశాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, సమస్యల పరిష్కారం, నేటి మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమలకు అనుగుణమైన కౌశలాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. సిఎస్ఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) సిఎస్డి (కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్) విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి సెషన్‌లో వక్తలు విద్యార్థులతో ప్రత్యక్షంగా చర్చలు నిర్వహించి, ప్రశ్నోత్తర కార్యక్రమాల ద్వారా వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో మరియు వారి భవిష్యత్తు అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు తెలిపారు. అలాగే, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని వర్క్‌షాప్‌లు నిర్వహించడానికి తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విభాగాధిపతి డా.దిలీప్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ధరణి, తదితర సిబ్బందిని, వక్తలను, మరియు విద్యార్థులను కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్, కోశాధికారి శ్రీమతి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



# హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు

తెలుగు భాషా శిక్షణా ప్రమాణ పత్రాల వితరణ

హాజరైన హిందీ ప్రచారసభ

హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి,

అధ్యక్షుడు ప్రొ? చంద్రదేవ్ యూనియన్ బ్యాంక్

హైదరాబాద్ జోనల్ ముఖ్య అధికారి కారే భాస్కర్ రావు




హైదరాబాద్, (కదిలించే వార్త) జనవరి 25: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ కార్యాలయం పరిధిలో ఉద్యోగాలు చేస్తున్న తెలుగు భాషేతర రాష్ట్రాలలోని యూనియన్ బ్యాంక్ అధికారులకు హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తమ మీద నమ్మకం వుంచి తెలుగు భాషా శిక్షణా కార్యక్రమమును అప్పచెప్పినందుకు యూనియన్ కన్వీనర్ శృతికాంత్ భారతి, శిక్షణ అధ్యాపకులు నాగేశ్వరరావు, సహాయకులు శివలింగం యూనియన్ ఆఫ్ ఇండియా కేంద్ర







తెలుగు భాషలో ప్రావీణ్యం పొందడానికి 20 రోజుల శిక్షణా కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడం జరిగినది. శిక్షణ పూర్తిచేసుకున్న అధికారులకు హిందీ ప్రచారసభ హైదరాబాద్ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రమాణ పత్రాలను, జ్ఞాపికలను అందించడం జరిగినది. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు మాట్లాడుచూ హిందీ ప్రచారసభ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాష శిక్షణా కార్యక్రమముల వలన హైదరాబాద్ జోనల్ పరిధిలోని అధికారులకు యూనియన్ బ్యాంక్ కస్టమర్ల మధ్య మరింత అనుబంధం ఏర్పడటంతో పాటు బ్యాంకు లావాదేవీలు మరింత పెరిగే అవకాశం వుందని శిక్షణా కార్యక్రమమును చక్కగా నిర్వహించిన హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రతినిధులు మాట్లాడుచూ యూనియన్

బ్యాంక్ కేంద్ర కార్యాలయం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

కార్యాలయం ముంబై అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వివేకానంద్,





రాబోయే కాలంలో నిర్వహించబడే తెలుగు శిక్షణా కార్యక్రమములు మరింత పటిష్టంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి, అధ్యక్షుడు ప్రొ? చంద్రదేవ్, పరీక్ష సంచాలకులు ప్రొ? సురేష్ పురీ,

హైదరాబాద్ జోనల్ కార్యాలయం ముఖ్య అధికారి కారే భాస్కర్ రావు, ఉప ముఖ్య అధికారి వి.ఎస్.వి., నాగేశ్, చీఫ్ మేనేజర్ బోస్లా శ్రీనివాసరావు అధికార భాషా సీనియర్ మేనేజర్ దేవ్కాంత్ పవర్, మేనేజర్ తపస్విని, అసిస్టెంట్ మేనేజర్ శృతిపాండే, తెలుగు శిక్షణ పూర్తిచేసిన మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత అగ్రగామి మహిళా సమితి ప్రథమ రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయండి

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వి సుందర రామరాజు..




కడప (కదిలించే వార్త) జనవరి 25: అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర మొదటి మహాసభలు ఫిబ్రవరి 12 13 తేదీలలో కడప నగరంలో అన్ని ఐఎంఏ హాల్లో నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా దగ్గరగా మీ మహిళా సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి (మాజీ ఎం.యల్.ఏ)పూర్ణిమ బిశ్వాస్, జాతీయ కమిటీ సభ్యురాలు పి ఎస్ ఆర్ ఎస్ ప్రవళికలు హాజరుకానున్నట్లు ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూల నుండి మహిళ ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర రామరాజు పిలుపునిచ్చారు. శనివారం కడప నగరంలోని ఓం శాంతినగర్ నెలకొని ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1939 సంవత్సరంలో ఈ దేశానికి సత్యాగ్రహాలతో నిరాహార దీక్షలతో స్వాతంత్రం సిద్ధించదని, సాయుధ పోరాటంతో మాత్రమే ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తుందని నేతాజీ ఇండియన్ నేషనల్ ఆర్మీ ఐ ఎన్ ఏ లో మహిళలకు స్థానం కల్పించడం కోసం "ఝాన్సీ లక్ష్మీ సేన" పేరుతో కెప్టెన్ లక్ష్మీ సైగల్ సారధ్యంలో మహిళా సాయుధ తిరుగుబాటు నిర్మాణం జరిగిందనీ, కాలక్రమంలో ఐఎన్ఏ సైన్యం 1943 అక్టోబర్ 26 నాటికి ఆజాద్ హింద్ ఫౌజ్ ఏ హెచ్ ఎఫ్ ప్రభుత్వం ప్రకటన చేయడం 1943 డిసెంబర్ 30న అండమాన్ నికోబార్ దీవులలో ఆజాద్ హింద్ ఫౌజ్ నూతన భారత ప్రభుత్వాన్ని స్థాపించడం జరిగింది. కార్యక్రమంలో రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాల నేపథ్యంలో 1947లో బ్రిటిష్ వారు, వలసలను వదులుకొని నేతాజీ భయంతో ఈ దేశానికి షరతులతో కూడిన స్వాతంత్రం ప్రకటించడం జరిగిందనీ వారు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, మహిళలకు ఆస్తి హక్కు,అంటరానితనం విద్యా,ఉపాధి,ఉద్యోగాలకు రిజర్వేషన్లు కల్పించాలని , మహిళలపై అత్యాచారాలను నిరోధించడం, చట్టసభలలో సగభాగం ప్రాతినిధ్యం కల్పన కోసం కులము,ప్రాంతీయ ఏర్పాటు వాద తత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తున్నది, నేతాజీ ఆశయాలతో ఈ దేశాన్ని ప్రేమించాలి!ఈ దేశాన్ని మార్చాలి!ఈ దేశాన్ని రక్షించాలి! దేశభక్తి తో ముందుకు సాగాలి, అంతరాలు లేని సమ సమాజ స్థాపన వనరుల సమీకరణ జాతీయ కరణ భారత సోషలిస్టు సిద్ధాంతాల ఆధారంగానే పారిశ్రామిక అభివృద్ధితో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, నేతాజీ ఆశయాల పరిధిలో కార్యచరణలో భాగంగా 2014 విభజిత ఆంధ్రప్రదేశ్ లో ఏఐఏఎంఎస్ కార్యచరణ ప్రారంభించే క్రమంలో 2025 ఫిబ్రవరి 12 13 తేదీలలో 2 రోజులు పాటు ఐఎంఏ హాల్ కడపలో రాష్ట్ర మహాసభలు నిర్వహించ తలపెట్టడం, ఈ మహాసభలలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సుబ్బమ్మ, హిమబిందు, అరుణ కుమారి లు పాల్గొన్నారు..

## మాజీ సిఎం కెసిఆర్ సోదరి మృతదేహానికి ఎంపీ రవిచంద్ర నివాళి



వరంగల్ (కదిలించే వార్త) జనవరి 25: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అక్క చీటి సకలమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్ర ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే రాజ్యసభలో తన సహచర సభ్యుడు దీవకొండ దామోదర్ రావుతో కలిసి మేడ్చల్ మండలం మునీరాబాద్ సుభిషి ఫారెస్ట్ ఏడ్జ్ విల్లాస్ వెళ్లి సకలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సకలమ్మ కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీ రవిచంద్ర, దామోదర్ రావులు పరామర్శించారు, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితర ప్రముఖులతో కలిసి రవిచంద్ర, దామోదర్ రావులు ఆమె అంతిమయాత్రలో పాల్గొని, అంత్యక్రియలకు హాజరై సకలమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



## ఎస్పీని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ బృందం..



కడప (కదిలించే వార్త) జనవరి 25: వైఎస్ఆర్ కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఈ.జి అశోక్ కుమార్ ను శనివారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ తో కూడిన బృందం ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి స్వాగతం పలికారు. జిల్లాలో కళాశాలల వద్ద ర్యాగింగ్, మాదకద్రవ్యాలు, డ్రగ్స్, వ్యసనాలపై ఉక్కు పాదం మోపాలని మహిళ విద్యార్థినిల రాకపోకల సమయంలో ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ను అందించారు. ఎస్పీని కలిసిన వారిలో నాయకులు ఉదయ్, బిల్లా నవీన్, అమృత్, ఫరీద్, ఆసిఫ్, ముజీబ్, రాజశేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల" ను తెలుసుకోవాలి

### జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురప్ప.



కడప (కదిలించే వార్త) జనవరి 25: మానవ హక్కుల రక్షణ చట్టాలను గూర్చి తెలుసుకోవాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రప్ప తెలిపారు. నగరంలోని ప్రెస్ క్లబ్ నందు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశ మందిరంలో శనివారం షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా మరియు నగర కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ షాబుద్దీన్ మరియు నగర అధ్యక్షులు గా ప్రసన్న కుమార్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ "షా మహమ్మద్" మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణే తమ ధ్యేయమని,ప్రతి ఒక్కరు మానవ హక్కుల రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాలని, పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మానవ హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉంటేనే సమాజంలో న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నజముద్దీన్, రాష్ట్ర అధ్యక్షులు అలీ షేర్ ఎస్ఎండి తాహిర్, జిలాని, బాదుల్లా, బషీర్ బుఖారి తాహిరుల ఖాదిరి,,మహిళ అధ్యక్షురాలు ఆస్మా,కిరణ్, రియాజ్ వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తారీక్ తదితరులు పాల్గొన్నారు..

## పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

### -సర్పంచ్ రంగారెడ్డి




కూడేరు (కదిలించే వార్త) జనవరి 25: పశు వులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సర్పంచ్ రంగారెడ్డి పశు వైద్యాధికారులకు సూచించారు. శనివారం కూడేరు మండల పరిధిలోని కమ్మూరులో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం మంచిదేనన్నారు. తర్వాత పశు వైద్యాధికారులు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు .కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రీనివాసులు ,ఎల్ఎస్ ఏ భాగ్యలక్ష్మి ,ఏహెచ్ఏలు రామాంజనేయులు ,దామోదర్, రఘువర్ధన్ ,యశోద ,భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రత అందరికీ అవసరం

### జీవిత బీమా పై కడపలో అవగాహనా ర్యాలీ




కడప (కదిలించే వార్త) జనవరి 25: దేశంలో ప్రతి ఒక్కరికీ ప్రమాద బీమా ఉండాలన్నదే తమ ధ్యేయమని టాటా జీవిత బీమా బ్రాంచ్ మేనేజర్ దుర్గాప్రసాద్, సీనియర్ అసోసియేషన్ టాటా ఏఐఏ నరసింహారెడ్డి లు అన్నారు. శనివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఐ ఆర్ డి ఏ సంస్థ చేత ప్రమాద బీమా పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంకల్ప యాత్ర పేరుతో టాటా బీమా సంస్థ శనివారం కడపలో ర్యాలీ చేపట్టింది. కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు టాటా ఏఐఏ జీవిత బీమా సంస్థ అధికారులు, ఏజెంట్లు ప్లకార్డులు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. సంకల్ప యాత్ర.. ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ అంటూ ఉద్యోగులు, ఏజెంట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జీవిత బీమా పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టాటా ఏఐఏ జీవిత బీమా సంస్థ దేశంలో ప్రతి ఒక్కరికీ జీవిత బీమా ఉండాలన్నారు. ప్రమాదాలు జరినపుడు ప్రజల కుటుంబాలను ఆదుకునేందుకు టాటా బీమా సంస్థలో అనువైన బీమాలు ఉన్నాయన్నారు. తమ కుటుంబ రక్షణ కోసమే కాకుండా ప్రతి ఒక్కరూ ఆర్థిక భద్రతతో ఉండాలన్నాదే తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా బీమా సంస్థ అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలనుకున్నవారు ఈ నెంబర్కు ఫోన్ 9642412808 చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సి బి ఏ నాగార్జున రెడ్డి, సి బి ఏ మధుసూదన్ రెడ్డి, సి బి ఏ గౌతమి, ఎన్టీఆర్ ఓబుల్ రెడ్డి, భాను ప్రతాప్ రెడ్డి, నాగ లక్ష్మీదేవి, ఎస్బిఐ నాగజ్యోతి, బిఎ పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాయర్ వయోగో క్షేత్ర ప్రదర్శన



పరకాల (కదిలించే వార్త) జనవరి 25: హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలంలోని వెంకటాపురం గ్రామ శివారులో ఇజ్జిగిరి రమేష్ వ్యవసాయ క్షేత్రంలో మొగిపురుగు ఉధృతంగా ఆశించడంతో బాయర్ కంపనీ వయోగో మందును పిచికారి చేయడం జరిగినది. ఈ మందు మొగి పురుగును సమర్థవంతంగా నివారిస్తూ వరి పైరు పచ్చగా ఏపుగా పెరిగి ఆరోగ్యవంతమైన పిలకలతో చూడముచ్చటగా ఉందని ఈ వరి పంట క్షేత్రమును చూసిన వివిధ గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మందు పని చేసే విధానం గురించి బాయర్ కంపెనీ ప్రతినిధి సి.సి.ఎం సతీష్ రైతు సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దామెర మండల పరిధిలోని గ్రామాల రైతులు కంపెనీ ప్రతినిధులు సూపర్ వైజర్ శ్రీకాంత్, జగన్,సేఫ్టీ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 25: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోలాపురం రమేష్ ఆధ్వర్యంలో పరకాలలో ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే రేవూరి పై కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ పరిపాలన చేసి డబుల్ బెడ్ రూములు ఏ ఒక్కరికి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వ బోతున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భూ కబ్జాలు చేసి, రాబందుల్లాగా ప్రభుత్వ ఖజానా కొల్లగొట్టారని తెలిపారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసి ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, మా ప్రభుత్వం ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు.ఇప్పటికే మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు లోపు విద్యుత్తు వాడిన వారికి ఉచితంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇకనుంచి అయినా పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణి, కాంగ్రెస్ కార్యకర్తలు జోలికి వస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ,జిల్లా నాయకులు రవీందర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, దరువల్ల కీర్తి, మత్స్య శాఖ చైర్మన్ గుండెబోయిన చిట్టిబాబు, సొసైటీ డైరెక్టర్లు రేవూరి జయపాల్ రెడ్డి,బూర రాజేందర్,వి.వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్ కాడబోయిన రమేష్, కుమారస్వామి,అయోధ్య కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 25: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.సి.బాల నారా యణగారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని తద్వారా మంచి ప్రజాప్రతినిధులు ఎన్నుకోబడి ప్రజలయొక్క ఆర్థిక అభివృద్ధికి విద్యాభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థినులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించినారు .ఈ సందర్భంగా విద్యార్థినిలు పాల్గొని ఓటు హక్కు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసుల రెడ్డి,అర్థశాస్త్ర విభాగ అధ్యాపకురాలు డా . ఎస్.సుగుణమ్మ ప్రజాపరిపాలన శాస్త్ర ,రాజనీతి శాస్త్ర విభాగాల అధ్యాపకులు వి.హేమావతి , కె. లిఖిత .వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా.రామిజ,ఆంగ్ల అధ్యాపకులు డా.రాధిక , సూపరింటెండెంట్ పి.ఆనందరావు మరియు అధ్యాపకేతర బంధం పాల్గొన్నారు

# పెడబల్లి గ్రామ పొలాలలో సోలార్ హబ్ అన్యాక్రాంతం

**నష్ట పరిహారాలు ఇవ్వకుండా కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి**

**పనులు చేస్తున్న శిరిడి సాయి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ**



ఎన్ పి కుంట(మండలం) (కదిలించే వార్త) జనవరి 25: కదిరనియోజకవర్గం నంబుల పులుకుంట మండల పరిధిలోని, పెడబల్లి కొత్తపల్లి గ్రామ పొలాలలో శిరిడి సాయి సోలార్ హబ్ దందా రోజురోజుకు మితిమీరుతుంది. పెడబల్లి గ్రామ పొలంలో సర్వేనెంబర్ 641-1 లో 1ఎకరా 50సెంట్లు, 633-3 లో 1ఎకరా 35 సెంట్లు, 632 - 2లో 12సెంట్లు, 633-2లో సెంట్లు, నాలుగింట ఒకభాగం పెడబల్లి గ్రామానికి చెందిన మంజుల గుర్రప్ప పెద్ద కుమారుడు అయిన మంజుల వెంకటరమణ కు రావల్సి ఉంది. ఈ సర్వే నెంబర్లపై ఇప్పటికే మంజుల వెంకటరమణ కదిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వెళ్ళాడు. కదిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి మంజుల వెంకటరమణకు నాలుగింట ఒక బాగం రావాలని ఫైనల్ డిక్రీ తో పాటు, ఇంజక్షన్ ఆర్డర్ కూడా వచ్చింది. ఇదే విషయంపై అప్పటికే భూమిని అక్రమంగా కొనుగోలు చేసిన శిరిడి సాయి కంపెనీ కి కదిరి జూనియర్ సివిల్ జడ్జ్ నుండి నోటీసు కూడా వెళ్లడం గమనార్హం. శిరిడి సాయి కంపెనీకి చెందిన డైరెక్టర్ రవి రవికుమార్ మంజుల వెంకట రమణతో శిరిడి సాయి కంపెనీకి భూమి అమ్మిన మంజుల రామకృష్ణ వద్ద నష్టపరిహారాన్ని చెల్లించేంత వరకు మంజుల వెంకటరమణ భూమిలో సోలార్ హబ్ పనులు చెయ్యమని నోటీసులు వెనక్కి తీసుకోవాలని చెప్పాడు. అందుకు మంజుల వెంకట రమణ ఒప్పుకోకపోవడంతో అక్రమంగా పనులు జరిపిస్తున్నారు. విషయం తెలుసుకున్న బాధితుడు వెంకటరమణ సోలార్ హబ్ పనులు జరుగుతున్న ప్రదేశంలో భార్య ప్రమీలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడతానని హెచ్చరించాడు. తన పొలంలో పనులు ఆపకపోతే పొలంలోనే బాధితుడు, వెంకటరమణ అతని భార్య ప్రమీల, ఆత్మ హత్య చేసుకుంటామని చెప్పడం జరిగింది. సంబంధిత అధికారులు సోలార్ హబ్ కబ్జాదారుల నుండి తనకు న్యాయం చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



వేంపల్లె. (కదిలించే వార్త) జనవరి 25: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటే వజ్రాయుధమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ తెలిపారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం మన వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజా స్వామ్యంలో మనకిచ్చిన బలమైన ఆయుధం ఓటే నన్నారు. ఆ ఓటును మంచి నాయకులను పాలకులుగా నిలపెట్టేందుకు వినియోగిద్దామన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటును నమోదు చేసుకోవాలని దాసరి రవిశంకర్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా.. ఇస్లాంపురం ఉర్దూ హైస్కూలులో ఘనంగా "మాక్ అసెంబ్లీ" నిర్వహించారు.

**ఓట్లు విలువ పై అవగాహన అందరికీ అవసరం..**

**బండి సుధాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు**




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 25: విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ,ఇస్లాంపురం, పులివెందుల విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా మారి "నమూనా శాసన సభ సమావేశం" జరిగే విధానాన్ని కళ్లకుకట్టినట్లుగా నిర్వహించారు. ఈ అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించి సభ్యులు ప్రశ్నల వర్షం, అధికారపక్షం సమాధానాలతో సందడిగా సాగింది.స్పీకర్గా పి.నస్రీన్ తాజ్ ముఖ్యమంత్రిగా యమ్.ఆసిఫా ప్రతిపక్ష నేతగా యస్.మాహీన్, ఇలా విద్యార్థులు చేపట్టిన పాత్రలు ఆలోచింపజేశాయి.'మాక్ అసెంబ్లీ'లో రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను ఉటంకిస్తూ ప్రశ్నల రూపంలో సంధిస్తూ సభను విజయవంతంగా నిర్వహించారు. ఇందులో ప్రజాప్రతినిధులుగా అభినయించిన విద్యార్థులు ప్రశ్నలు అడిగిన తీరు, సమాధానాలు చెప్పిన విధానం






వీక్షకులను ఆకట్టుకుంది. విద్యార్థి దశలోనే సమకాలీన రాజకీయ అంశాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కలిగే విధంగా మాక్ అసెంబ్లీని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంతో చక్కగా విద్యార్థులు నిర్వహించడం అభినందనీయని, ఓటు విలువ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలమని,ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని, ఓటు నమోదు కాని వారు వెంటనే నమోదు చేసుకోనే విధంగా తమతమ కుటుంబ సభ్యులకు చైతన్యం కల్పించాలని విద్యార్థులకు కోరారు.. భారత రాజ్యాంగాన్ని గౌరవించి, అమలు చేయడం లోనే నిజమైన దేశభక్తి దాగి ఉందని తెలిపారు.. ఓటు హక్కు విలువ, మాక్ అసెంబ్లీ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రతిభ సర్టిఫికెట్ లను బహుకరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీదేవి, లలిత, హుస్సేన్ బి, అబ్దుల్ లతీఫ్, సనావుల్లా, యూనస్,ఇక్బాల్, ఫిర్దోస్ జహాన్, నరసింహాలు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి యువత, ఓటు హక్కు లేనివారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.

**-ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు**

**ఓటు హక్కును వినియోగించాలి.**

**-15 జాతీయ ఓటర్ల దినోత్సవం లో పాల్గొన్న**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.**










అనంతపురం,(కదిలించే వార్త) జనవరి 25 నేటి యువత, ఓటు హక్కు లేనివారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం జనవరి 25వ తేదీన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జూనియర్ కాలేజ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డీఆర్ఓ ఏ.మలోల, ఆర్డీవో లు తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..**

ఈ సంవత్సరం థీమ్ "ఓటింగ్ సమానమైనది ఏమీ లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం యొక్క ముఖ్య ఉద్దేశం పేర్కొన్నారు. జనవరి 25, 1950న స్థాపించబడిన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతున్నది, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఓటు యొక్క ప్రాముఖ్యత పౌరులకు అర్థమయ్యే విధంగా చెప్పడం మరియు పౌరులలో ఎన్నికల అవగాహనను పెంపొందించడం మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి చురుకైన భాగస్వామ్యాన్ని ప్రేరేపించడం. దేశంలోని ఓటర్లకు అంకితం చేయబడింది, జాతీయ ఓటర్ల దినోత్సవం కొత్త ఓటర్ల నమోదును ప్రోత్సహించడంతో పాటు ఇటీవల అర్హత పొందిన యువతి,యువకులు. దేశవ్యాప్తంగా, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లను సత్కరించి మరియు వారి ఎలెక్టర్ ఫోటో ఐడెంటిటీ కార్డ్ ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్ లు శివలింగమ్మ, నల్లమ్మ గార్లకు సన్మానం చేసి, 18 సంవత్సరాలు పైబడిన నూతన యువ ఓటర్లు సాయికుమార్, చరణ్, జ్యోత్స్న, ఈశ్వర్ సాయి, సాయికృష్ణ ప్రవంతి లకు ఎపిక్ కార్డులు అందజేసి ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో పాల్గొన్న జూనియర్ కళాశాల స్థాయిలో వ్యాసరచన పోటీలలో సంబంధించి ఎస్. అమృత మొదటి స్థానం, దీపిక రెండవ స్థానం, మల్లీశ్వరి మూడవ స్థానంలో నిలవగా బహుమతులు అందజేశారు. వక్తృత్వ పోటీలకు సంబంధించి లక్ష్మి నవ్య శ్రీ మొదటి స్థానం, మల్లికా రెండవ స్థానం, రిఫాత్ మూడవ స్థానంలో బహుమతులు అందజేశారు. పాఠశాల స్థాయిలో వ్యాసరచనలో హర్షవర్ధన్ మొదటి స్థానం, మేఘన రెండవ స్థానం, పూర్ణ పుష్కల మూడవ స్థానంలో బహుమతులు అందించారు. వక్తృత్వ పోటీలకు సంబంధించి కళ్యాణ చక్రవర్తి మొదటి స్థానం, ఎం.హర్షవర్ధన్ రెండవ స్థానం, చి.దుర్గ మూడవ స్థానంలో బహుమతులు అందజేశారు. అలాగే అనంతపురం జిల్లాలో ఎలక్షన్ సెల్ కి సంబంధించి ఉత్తమ సేవలందించిన డిప్యూటీ తహసీల్దార్లు శ్రీమతి సుజాత దేవి, నాగేంద్రప్రసాద్ లకు, సీనియర్ అసిస్టెంట్ లు ఎన్.వి ప్రసాద్, శ్రీనివాసులు, ఐటి సపోర్ట్ టీం, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అవార్డులను జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీవో లు కేశవ నాయుడు, వసంత్ కుమార్, ఇ.ఆర్.ఓ లు శీరీష, మల్లికార్జున, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్,డివిఈఓ వెంకటరమణ నాయక్, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ అలెగ్జాండర్, సమాచార పౌర సంబంధాల అధికారి గురు స్వామి శెట్టి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఎన్నికల రీజనల్ కోఆర్డినేటర్ నబి రసూల్, వివిధ విభాగాల సూపరింటెండెంట్, ఉద్యోగులు, వివిధ కళాశాల, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల దినోత్సవంలో వెంగమ్మ కు ఘనంగా సన్మానం చేసిన తాసిల్దార్ ఈశ్వరయ్య



లింగాల (కదిలించే వార్త) జనవరి 25 లింగాల మండలంలోని చిన్న కూడాల గ్రామంలో పోలింగ్ సెంటర్ నెంబర్ 65 పరిధిలో గల 108 సంవత్సరాల గల వృద్ధురాలికి చిన్నకోట్ల వెంగమ్మ ను లింగాల తాసిల్దార్ ఈశ్వరయ్య మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.ఓటు విలువ ప్రతి ఒక్కరు తెలుసుకొని మీ ఓటు మీరే స్వయంగా మీరే వేయాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కావున ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన వివరించారు. అదేవిధంగా యువత కూడా ఓటు హక్కు గురించి తెలుసుకొని అర్హులైన వారు ఓటుకు నమోదు చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ,హసనమ్మ, వీఆర్ఏ,రాములమ్మ, మరియు గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదల పై విద్యార్థులకు అవగాహన




వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 25 పట్టణం లోని శ్లోక స్కూల్ విద్యార్థులు క్షేత్ర సాయి సందర్శన చేసారు నియోజకవర్గం లోని పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళారు.మొదటగా వేంపల్లి లోని అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించారు.అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది క్లుప్తంగా వివరించారు.ప్రమాదం జరిగినపుడు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలనీ అన్నారు.అనంతరం పులివెందుల మెడికల్ కాలేజ్ కి వెళ్ళారు చదువుకునే విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచాలని వారికి సూచించారు ఎలాంటి వ్యాధులు ప్రభల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.వేముల పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ పోలీసు సిబ్బంది వారికి వ్యక్తిగత భద్రత గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ బండి నవనిశ్వర్ రెడ్డి ,అధ్యాపక బృందం పాల్గొన్నారు

# కరుట్లపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం



కూడేరు (కదిలించే వార్త) జనవరి 25 కూడేరు మండల పరిధిలోని పరుసపల్లిలో శనివారం పశువు సమర్థత శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశువులకు వచ్చే వ్యాధుల గురించి పశుపోషకులకు అవగాహన కల్పించారు. వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి వివరించారు .కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి శ్వేత ఏహెచ్ఏలు ఎర్రి స్వామి, సుబ్బరాయుడు, రాఘవ, సర్దార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నల్లమ్మ తల్లి పంచమ వార్షికోత్సవ తిరునాల..



కడప (కదిలించే వార్త) జనవరి 25 వీరపనాయిని పల్లి మండలం కీర్తి పల్లె గ్రామం లో ఈనెల 31వ తేదీన శుక్రవారం శ్రీశ్రీశ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల కన్నుల పండుగగా జరుగుతుందని దేవాలయ చైర్మన్ రామ్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామం నందు అతి పురాతనమైన శ్రీ నల్లనమ్మ తల్లి దేవాలయమును నూతనముగా నిర్మించి 31వ తేదీన ఉదయం 6 గంటలకు పంచమ వార్షికోత్సవం జరుగునని తెలిపారు 28వ తేదీన మంగళవారం 5 గంటలకు గణపతి పూజ జమ్మి చెట్టు పూజ నాగదేవత పుట్ట వద్ద పూజలు జరుగును అన్నారు 29వ తేదీన సాయంత్రం మూడు గంటలకు గ్రామ దేవతల పూజా కార్యక్రమం అనంతరం ఏడు గంటలకు కుంకుమార్చనలు జరుగునన్నారు 30 తేదీన 6 గంటలకు గణపతి పూజ స్వస్తి వాచనము మండప ఆరాధన అమ్మవారికి విశేషాలు కుంకుమార్చనలు జరుగును అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నర్సింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి హాజరై బండలాగుడు పోటీలలో పాల్గొని పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగలరన్నారు. అలాగే ఈ తిరుణాల సందర్భంగా కీర్తి పల్లె గ్రామానికి సంబంధించిన అన్ని కులాల వారి ఆడబిడ్డలకు పసుపు కుంకుమ చీర జాకెట్ ఒడి బియ్యం సాంప్రదాయపద్ధంగా ఇవ్వబడునన్నారు కావున ఈ తిరుణాలకు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# పరకాల మున్సిపాలిటీ పాలకవర్గం ఆత్మీయ వీడుకోలు సమావేశం



పరకాల (కదిలించే వార్త) జనవరి 25 హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని శనివారం రోజు ఆత్మీయ వీడుకోలు తీసుకోవడం జరిగినది. పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పాలకవర్గానికి వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పాలకవర్గానికి ముగింపు సమావేశం నిర్వహించి శాలువాలతో సన్మానించారు. తదనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మాట్లాడుతూ పరకాల పట్టణ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి మమ్ములను నడిపించిన పరకాల పట్టణ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, కృతజ్ఞతలు తెలిపారు. సమావేశ అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపాలిటీ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, మున్సిపాలిటీ పాలవర్గం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పారదర్శక వంతమైన ప్రజా పాలనను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




పరకాల (కదిలించే వార్త) జనవరి 25 రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజా పాలనను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సంగెం మండలం వెంకటాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పంపిణి కార్యక్రమం పై ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ప్రజలే పాలకులు- ఇది ప్రజా పాలన ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రావడం జరుగుతుందని, అదేవిధంగా రేషన్ కార్డు లేనివారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలుగా పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రజా పాలనలో, కులగన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని సూచించారు. రైతు బంధు పేరుతో గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసి ప్రజలకు అప్పు చూపడం జరిగిందని మండిపడ్డారు. రైతు పండించే పంటకు రైతు భరోసా వర్తిస్తుందని, గుట్టలు షెడ్లు, బీడు భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టు పనుల కోసం కమిషన్ల కోసం చేసిన అవినీతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని 10 సంవత్సరాలు ఏమి చేయనివారు ఏ ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని అన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.



# ప్రజాస్వామ్య విజయంలో ఓటర్లే కీలకం - జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.




హనుమకొండ (కదిలించే వార్త) జనవరి 25 ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ల భాగస్వామ్యం కీలకం అని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముఖ్యోద్దేశం 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేవిధంగా కృషి చేస్తుందన్నారు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, మరెక్కడా లేనంత మంది ఓటర్లు మన దేశంలో ఉన్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయంటే ఓటర్లే అందుకు కారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతం లో ఓటింగ్ శాతం అధికంగా నమోదవుతుందని, కానీ పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతుందన్నారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ఓటర్లు వినియో గించుకొనే విధంగా సమాజంలో చైతన్యం రావాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ఓటర్లుగా తాము తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియో గించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా నూతనంగా ఓటు హక్కు వచ్చిన ఓటర్లు, సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన, తదితర కార్యక్రమాలను నిర్వహించిన వివిధ శాఖల అధికారులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డాక్టర్ నారాయణ, రాథోడ్ రమేష్, డీటీవో శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యామ్ సుందర్, నాగవెల్లి రజినీకాంత్ ఎండీ నేహాల్, ప్రవీణ్ కుమార్, ఎస్డీ. ఫైజుల్లా,పాల్గొన్నారు.




# ఓటు చాలా విలువైనది

**జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలలో - 80 ఏళ్ల వృద్ధురాలికి సన్మానం..**



వల్లూరు (కదిలించే వార్త) జనవరి 25 ఓటు విలువైనది ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని వల్లూరు మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పార్వతి అన్నారు, మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను నిర్వహించి రెవిన్యూ అధికారులు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డితో కలిసి గ్రామంలోని 80 ఏళ్ల పైబడిన వృద్ధురాలు షేక్ కాసింబి కి ఘనంగా సన్మానం చేసి ఇంతవరకు ఎన్నోసార్లు ఓటు వేసిన ఆమె అనుభూతిని పంచుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రభుత్వ ఆదేశాల నిమిత్తము ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు, ఓటు చాలా విలువైనది 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు, ప్రజలు ఓటు తమ ఆయుధంగా తమ హక్కుగా వినియోగించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది టిడిపి నాయకులు కొప్పల చిట్టిబాబు, మద్దూరి సురేష్, సునీల్, దాసరి శ్రీనివాసులు, రాజేష్, సద్దాం హుస్సేన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో... జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు.

–పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ... ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు





అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25** జిల్లా ఎస్పీ పి.జగదీష్,ఆదేశాలు మేరకు జిల్లాలోని పలు గ్రామాలు/కాలనీలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి



విస్తృత తనిఖీలు నిర్వహించారు. పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో హెచ్చరించారు.

## ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారాన్ని అందుకున్న అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్.




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25:** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి చేతుల మీదుగా ప్రదానం చేసారు.2024వ సం., ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ పారదర్శకతతో ఎన్నికలను నిర్వహించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు ఎస్పీ ని "ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం" కు ఎంపిక చేశారు.ఈనేపథ్యంలో ...విజయవాడ నందు ఈరోజు జరిగిన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఏ.పి. డా. శ్రీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా జిల్లా ఎస్పీపి.జగదీష్ ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారాన్ని అందుకున్నారు.

## మీరు చూపిన అభిమానాన్ని గుండెల్లో పెట్టుకుంటాం

–పరిటాల రవి వర్ధంతి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

–ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రకటన.

–ఈ జన స్పందన మాపై మరింత బాధ్యత పెంచిందన్న సునీత, శ్రీరామ్



రాప్తాడు **(కదిలించే వార్త) జనవరి 25** మాజీ మంత్రి, టీడీపీ నాయకులు కీ శే పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు చూపిన అభిమానాన్ని గుండెల్లో పెట్టుకుంటామని పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కుమారుడు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. రవి 20వ వర్ధంతి నేపథ్యంలో వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పరిటాల రవి వర్ధంతి కోసం రామగిరి మండలం వెంకటాపురం గ్రామానికి వేలాదిగా జనం తరలివచ్చి ప్రజా నేతపై అభిమానం చాటుకున్నారన్నారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రముఖులు, అభిమానులు వచ్చి ఘన నివాళులర్పించారన్నారు. వర్ధంతి కార్యక్రమం కోసం వారం రోజుల పాటు శ్రమించిన పోలీసులు, ఆర్.డబ్ల్యూ.ఎస్, విద్యుత్ శాఖ, శానిటేషన్ సిబ్బంది, వాలంటీర్లు, కళాకారులు, భోజనశాల నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర టీడీపీ కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని టీడీపీ కార్యాలయాలు, ఇతర చోట్ల వర్ధంతి కార్యక్రమాలు, రక్తదాన శిభిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా జనం చూపిన ఈ అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. ముఖ్యంగా పరిటాల రవి మరణించి 20ఏళ్లైనా ప్రజల గుండెల్లో ఆయనకున్న స్థానం చూసి చలించి పోయామన్నారు. వర్ధంతి రోజున వచ్చిన జన స్పందన మా పై మరింత బాధ్యత చూపిందన్నారు. పరిటాల రవి చూపిన మార్గంలో రానున్న రోజుల్లో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇక నుంచి రవి ఆశయ సాధనలో మరిన్ని అడుగులు పడుతాయని.. మీ ఆదారాభిమానాలు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తెలిపారు..

## అనంతను కలిసిన డాక్టర్స్ విభాగం అధ్యక్షులు.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ విభాగం నగర అధ్యక్షులుగా తాటిచెర్ల గౌస్ పీరా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులతో గౌస్ పీరా వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతను కలిసిన క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులు.




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం నగర అధ్యక్షులుగా విజయ్ సతీష్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నాయకులతో విజయ్ సతీష్ కుమార్ వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 25** స్థానిక శ్రీరాం నగర్ వీధికి చెందిన తమ్మిశెట్టి శ్రీధర్ (15) అనే విద్యార్థి అదృశ్యం అయ్యాడని ఎస్ఐ రంగారావు తెలిపారు. ఈ మేరకు వేంపల్లి పోలీసు స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. విద్యార్థి తండ్రి వెంకటేష్ వివరాలు మేరకు ఈ నెల 18వ తేదిన రాత్రి 8 గంటలకు కాలేజీకి చక్రాయపేటకు వెళ్లుతున్నాని చెప్పి ఇంటి నుండి శ్రీధర్ వెళ్లిపోయాడని తెలిపారు. రెండు రోజుల తర్వాత విద్యార్థి తండ్రి తమ్మిశెట్టి వెంకటేష్ కు కళాశాల నుండి మీ అబ్బాయి కాలేజీకి రాలేదని సమాచారం వచ్చిందని తెలిపారు. విషయం తెలుసుకున్న తండ్రి వెంకటేష్ చుట్టూ ప్రక్కల గ్రామాలకు, బంధువులు ఇళ్లుకు వెళ్లి వేతికిన ఆచూకీ లభించలేదు. విద్యార్థి తండ్రి శనివారం వేంపల్లెలో పోలీసు పిర్యాదు చేశారు. దీంతో పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. విద్యార్థి ఆచూకి ఎక్కడైనా కనపడితే పోలీసులు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అనంతను కలిసిన మహిళా విభాగం అధ్యక్షురాలు.




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షులుగా సాకె చంద్రలేఖ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున మహిళలతో సాకె చంద్రలేఖ వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతను కలిసిన మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు.



అనంతపురం**(కదిలించే వార్త) జనవరి 25** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ విభాగం నగర అధ్యక్షులుగా ఎం.దేవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎం.దేవి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది.

–ఓటు హక్కును నూరు శాతం వినియోగించు కో వాలి.

–ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం


–18 సంవత్సరాల నుండి యువతీ యువకులందరూ ఓటర్లుగా నమోదు కావాలి.

–జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,**(కదిలించే వార్త) జనవరి 25** ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాల నుండి యువతీ యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సభికులసే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ గావించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారధి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజాస్వామ్య విలువలు కాపాడే విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకుల్ని ఎన్ను కోవాలని తెలిపారు. 18 సంవత్స రాల నిండిన యువతి, యువకులు అందరూ హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంకా ఓటు నమోదు చేసుకొని వారు ఎవరైనా ఉన్నట్లయితే వారికి అవగాహన కల్పించి, ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు కలిగిన యువత 60శాతం మాత్రమే ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని, నూరు శాతం వినియోగించుకునే విధంగా వారిలో చైతన్యం రావాలన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక పోషిస్తాయని ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కు అన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి వ్యక్తి ఎలాంటి బేద భావాలు లేకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించేది ఓటరు మాత్రమే అని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారుఓటు హక్కును పై ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ఓటరులందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటేలా పిలుపునిద్దామని కలెక్టర్ అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణ, ప్రలో భాలకు తావు లేకుండా ఆలోచించి మంచి వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు.

## అనంతను కలిసిన ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటలెక్చువల్ విభాగం నగర అధ్యక్షులు గా డా.సి.జయప్రకాశ్ రెడ్డి నియ మితులయ్యారు. ఈ సందర్భంగా డా.సి.జయప్రకాష్ రెడ్డి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు డా. శంకరయ్య, డా. జనార్ధన్ రెడ్డి, వై భాస్కర్ రెడ్డి, డా. మహదేవరెడ్డి, వి. వెంకట్ రెడ్డి లు ఉన్నారు.

## లహరి డాన్స్ ఫిట్నెస్ అకాడమీ రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న బోయ గిరిజమ్మ.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25** అనంతపురము నగరంలోని లహరి డాన్స్ ఫిట్నెస్ అకాడమీ వారు విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక టి.టి.డి కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన రజతోత్సవ వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాన్స్ అకాడమీ విద్యార్థులచే ప్రదర్శించిన పలు నృత్య రూపాలను వీక్షించారు. ఉభయ అనంతపురము జిల్లా వ్యాప్తంగా వివిధ నృత్య రూపాలలో శిక్షణ ఇస్తున్న సుమారు 25 మంది నాట్య గురువులకు చైర్ పర్సన్ శాలువా, మెమెంటోలతో







సత్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ భారత సంస్కృతిలోని 64 కళల్లో అతి ముఖ్యమైనది నృత్యం, కాలి గోటి నుండి కనుబొమ్మల వరకు లయబద్ధంగా అభినయిస్తూ, హావభావాలు పలికించడం గొప్ప కళ. ఎన్నో కళలకు పుట్టినిల్లు అనంతపురము జిల్లా, అలాంటి గొప్ప కళల్లోని నృత్యాన్ని అనంతపురము జిల్లాలో 25 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న లహరి డాన్స్ ఫిట్నెస్ అకాడమీ యాజమాన్యం, డ్యాన్స్ మాస్టర్ హరి కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నగర పాక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, సినీ డాన్స్ మాస్టర్ శ్రీమతి జయ డాన్స్ మాస్టర్లు, పుర ప్రముఖులు మరియు ఔత్సాహికులు పాల్గొన్నారు.

## భారతదేశ స్థాయిలో అవార్డు దక్కించుకున్న...



కనేకల్,**(కదిలించే వార్త) జనవరి 25:** కనేకల్ మండల పరిధిలోని హనకనహాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల నందు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాటిల్ గీతా రెడ్డి ,మహాలక్ష్మి లు గైడ్ టీచర్ మేడ ప్రసాద్ మార్గదర్శకత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరపున ప్రదర్శించిన ఎగ్జిట్ కు దక్షిణ భారత దేశ స్థాయి లో స్పెషల్ అవార్డ్స్ దక్కించుకున్నారు.

## ఆ ర్డి టి చిల్డ్రన్ హోమ్ పరిశీలించిన సిడిపిఓ లక్ష్మీప్రసన్న...



కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 25:** కనేకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిదిలో ఉన్న ఆర్ డి టి హోమ్, ను చిల్డ్రన్ హోం లను జిల్లా పర్యవేక్షణ కమిటీ సోమవారం పర్యవేక్షించింది. ఈ మేరకు ఆర్డిటి హోమ్ చిల్డ్రన్ హోం ల పర్యవేక్షణలో భాగంగా ప్రస్తుతం ఆయా హోం ల పనితీరు, రికార్డుల నిర్వహణ తదితర అంశాల గురించి నిశితంగా పరిశీలించినట్లు తెలిసింది. బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం చిల్డ్రన్ హోం రిజిస్ట్రేషన్ కొరకు దరకాస్తు చేసుకున్న నేపథ్యంలో ఈ పర్యవేక్షణ జరిగింది. సదరు జిల్లా కమిటీ పర్యవేక్షించింది. చిల్డ్రన్ హోం లో డాక్యుమెంట్స్ మరింత మెరుగు పరుచుకోవాలని సూచించినట్లు తెలిసింది. పర్యవేక్షణ అనంతరం చిల్డ్రన్ హోం ల పనితీరు, యాజమాన్యం, డాక్యుమెంట్స్ నిర్వహణ మౌళిక వసతులు తదితర అంశాలపై తుది నివేదికను జిల్లా కలెక్టర్ కు పర్యవేక్షణ కమిటీ అందిస్తుందన్నా రు.కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణ టీమ్ కన్వీనర్ ఫరుకు భాష, జిల్లా పర్యవేక్షణ అధికారి కో కన్వీనర్ ఆర్ మంజునాథ్, ఫరూక్ బాషా జిల్లా ప్రొబేషన్ అధికారి సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న సీడీపీఓ కనేకల్ ప్రాజెక్ట్ ఎఫ్ఎసి వెంకటేశ్వరి (ప్రొటెక్షన్ అధికారి) ఎల్సిపిఓ, సంధ్యారాణి. పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో గాంధీతో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

షెడ్యూల్ కులాల నాయకుడు శరత్ బాబు..



కడప**(కదిలించే వార్త) జనవరి 25:** ప్రభుత్వ కార్యాలయంలో గాంధీతో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని షెడ్యూల్ కులాల నాయకుడు కోడి కూతల శరత్ బాబు డిమాండ్ చేశారు. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన గణతంత్ర దినోత్సవం నాడు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చెయ్యాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ఏర్పాటు చేసేలా అన్ని శాఖల ఉద్యోగులుకు అదేశాలు ఇచ్చి గణతంత్ర దినోత్సవం జరపాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు ఏర్పాటు చెయ్యాలన్న ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు అమలు చెయ్యడం లేదని, ఫోటోలు పెట్టకుండా నిర్లక్షం చేస్తున్నారన్నారు. తప్పక అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు..

## సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దాం.

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, **(కదిలించే వార్త) జనవరి 25:** సమన్వయంతో స్థానిక సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. శనివారం విమానాశ్రయంలో ఎయిర్పోర్టు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ హోదాలో కలెక్టర్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయంలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, విమానాశ్రయం నిర్వాహకుల మధ్య పరస్పర సహకారం ఉండాలని సమాచార బదిలీతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలు పెంచాలని సూచించారు. అనంతరం విమానా శ్రయం సిబ్బంది ఏర్పాటు చేసిన పవర్ ప్రజెంటేషన్ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డైరెక్టర్ వీరరాఘవ గ్రూప్ కమాండ్, విమానాశ్రయం అడ్మిన్ లక్ష్మీనారాయణ, ఆర్టీఓ సువర్ణ, పుట్టపర్తి డిఎస్పి, ఎమ్మార్వో నీలకంఠారెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ ప్రహల్లాద, అడిషనల్ డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ పి శంకర్ ప్రసాద్, సిఐ,బి. బొజ్జప్ప, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి నవీన్ కుమార్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎస్ఎండి సాదిక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా టీడీపీ సీనియర్ నాయకుడు గంగారాం.

–శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి, టీడీపీ నాయకులు.

–పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తా.. గంగారాం.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 25:** అనంతపురం జిల్లా సర్వజనాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా టీడీపీ సీనియర్ నాయకుడు కోనంకి గంగారామ్ నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరిస్తూ.. అందరికీ నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి గంగారాంకి సూచించారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ తనకు దక్కిన ఈ అవకాశాన్ని ఒక పదవిలా చూడనని.. ఇది నాపై పెట్టిన బాధ్యతగా భావిస్తానన్నారు. పేద ప్రజలకు వైద్యం విషయంలో సాయం చేసే ఒక గొప్ప అవకాశం వచ్చిందన్నారు. ఆసుపత్రిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి, పేదలకు ఇంకా మెరుగైన వైద్యం అందించేందుకు ఏం చేయాలన్న అంశాలపై దృష్టిసారిస్తానన్నారు. తనకు ఈ అవకాశం వచ్చేలా చూసిన ఎమ్మెల్యే దగ్గుపాటికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టీడీపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, జిల్లా టిడిపి అధికార సరిపూటి రమణ, పార్లమెంటు మీడియా కో ఆర్డినేటర్ కూచి హరి, నాయకులు నెట్టెం బాలకృష్ణ, గోపాల్ గౌడ్, చేపల హరి, బండి కాశీ విశ్వనాథ్, జోగి రాజేంద్ర, ఈడిగ నాగభూషణం, వడ్డే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిర్వహించేందుకు సర్వం సిద్ధం

జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 25:** జనవరి 25 తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలా నిర్వహిస్తున్నామని, ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సర్వం సిద్ధం చేసామని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అసిస్టెంట్ కలెక్టర్ వినూత్నతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగిందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.చే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం, పరేడ్ కమాండ్ చే రాష్ట్రీయ సెల్యూట్ సమర్పణ, పరేడ్ సందర్శన, మార్చ్ ఫాస్ట్, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, తదితర అన్ని కార్యక్రమాలను సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పెరేడ్ గ్రౌండ్ లో సిటింగ్ ఏర్పాట్లు, స్టాల్స్, శకటాల ఏర్పాట్లు చేయడం జరిగిందని, గ్యాలరీల వద్ద సిబ్బందిని నియమించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పెరేడ్ గ్రౌండ్ లో పనులన్నీ పూర్తి చేయడం జరిగిందని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా దారి మళ్లించాలని తెలిపారు. వేడుకలు సభికులకు బాగా కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు పూర్తి చేయడం



జరుగుతోందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి స్నాక్స్, తాగునీరు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వేడుకలు విజయవంతం చేసేందుకు అధికారులు అంతా సమన్వయం పనిచేస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. – ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. మలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్.



ఆంధ్ర ప్రదేశ్, **(కదిలించే వార్త) జనవరి 25:** నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్.కళల విభాగంలో బాలకృష్ణకు పద్మభూషణ్

KADLINCHE VAARTHA Telugu daily
వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ప్రపంచ ప్రయాణం 19వ శతాబ్దంలోకి..?

మనుషుల సంతోషాన్ని విస్తృతపరుస్తూ సమాజం ముందుకే వెళుతుందని మనం నమ్ముతాం. మొన్నటికంటే నిన్న మిన్నగా.. నిన్నటి కంటే నేడు ఘనంగా.. నేటి కంటే రేపు మరింత అద్భుతంగా ఉంటుందంటూ రెండుమూడు వందలేళ్లల్లో చాలా రచనలు వచ్చాయి. ఆశలు లేకపోతే అడుగులే పడవు. భవితకు భరోసా కనపడకపోతే మన ప్రయత్నాల్లో ఊపూ ఉత్సాహం ఉండదు. సుదీర్ఘ కాలప్రవాహంలో సమాజం ముందుకు నడవటం నిజం! స్థూలంగా చరిత్ర చెప్పేది ఇదే! కానీ వెనుకంజ లేని సమాజమూ జీవితమూ ఉండవు. ఆ వెనుకంజ ఒక్కోసారి భయం కొల్పుతుంది. గతాన్ని నెత్తిమీదకు తెచ్చిపెడుతుంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి డొనాల్డ్ ట్రంప్ గెలిచిన నాటి నుంచి ఒక వెనుకంజ గురించి తరచూ వినపడుతోంది. అంతర్జాతీయ వ్యవహారాల వ్యాఖ్యాత, ప్రముఖ పాత్రికేయుడైన ఫరీద్ జకారియా ఇటీవల తన 'గ్లోబల్ పబ్లిక్ స్క్వేర్' టీవీ కార్యక్రమంలో ట్రంప్ విజయంతో 19వ శతాబ్దం నాటి సామ్రాజ్యవాదపు (ఇంపిరియలిజం) పోకడలు మళ్లీ విజృంభిస్తాయా అనే ప్రశ్నను లేవనెత్తారు. సంతృప్తికరమైన జవాబు మాత్రం రాలేదు. సమాధానాలు రానంత మాత్రాన ప్రశ్నల విలువలు తగ్గిపోవు. చరిత్రలో జవాబులకంటే ప్రశ్నలకే బలం ఎక్కువ. మనిషి అన్వేషణలన్నీ ప్రశ్నలతోనే మొదలయ్యాయి. మహామహా ఆవిష్కారాలన్నీ వాటితోనే సాధ్యమయ్యాయి. వస్తువులను, పరికరాలను సృష్టించుకుని మనుగడ సాగిస్తున్న మనుషులకు ప్రపంచ సృష్టికి కూడా ఎవరో కారణమై ఉంటారనే ప్రశ్న తట్టి.. జవాబుల కోసం సాగించిన చింతనాన్వేషణతోనే మతాలన్నీ ఊపిరులు పోసుకున్నాయి. ఒక పథకంతో, శ్రమతో చేసే వస్తు, పరికర సృష్టే మానవ జీవనసారం కాబట్టి ఈ చరాచర ప్రపంచమూ అటువంటి సృష్టిజనితమేనని మనిషి అనుకున్నాడు. కాబట్టి ప్రశ్నకున్న విశిష్ట ప్రాధాన్యత నుంచి చూస్తే 19వ శతాబ్దం నాటి సామ్రాజ్యవాద పోకడలు మళ్లీ విజృంభిస్తున్నాయా? అన్నది సందర్భోచితమైందిగానే తోస్తుంది. లోతుగా పరిశీలిస్తే ఆ ప్రశ్నకు సమాధానం అవుననే కొంతమేరకు చెప్పుకోవాల్సి వస్తుంది. ఆనాటి పోకడలు కొన్ని ఇప్పుడు స్పష్టంగా కనపడుతున్నాయి. ఇవి ఎంత బలపడితే అంతగా ప్రపంచం వెనుకడుగులు వేస్తున్నట్లుగా కచ్చితంగా భావించొచ్చు. 19వ శతాబ్దంలో సామ్రాజ్యవాదాన్ని అనుసరించిన దేశాలన్నీ జాతీయవాదంతోనే తమ ఆక్రమణలను, ఆధిపత్యాన్ని సమర్థించుకున్నాయి. తమ దేశమే అన్ని రంగాల్లోనూ ముందుండాలనే వాదననే ప్రచారాస్త్రంగా చేసుకుని ప్రజలను యుద్ధోన్ముఖంగా నడిపించాయి. మొదటి ప్రపంచయుద్ధం ఆ విధంగానే వచ్చింది. అగ్రస్థానం కోసం అన్ని నియమాలనూ కాలదన్నాయి. వెనుకబడిన దేశాల ప్రజలకు నాగరికతనూ ఆధునికతనూ సాంకేతిక%-%శాస్త్ర విజ్ఞానాన్నీ అందివ్వటానికే ఆక్రమణలూ ఆధిపత్యాలూ యుద్ధాలూ అవసరమని వాదించాయి. సామ్రాజ్యవాదం ప్రత్యక్ష ఆక్రమణ రూపంలోనే ఉండాల్సిన పనిలేదు. కీలుబొమ్మ ప్రభుత్వాలను పెట్టి కీలక నిర్ణయాలన్నీ గుప్పెట్లో పెట్టుకుని సంపదను తరలించుకుపోయే పరోక్ష సామ్రాజ్యవాదమూ ఉంటుంది. రెండిటిలోనూ జరిగేది ఒకటే. ముడిసరుకుల సరఫరా కేంద్రంగా ఆక్రమిత దేశాలను మార్చివేయటం, పారిశ్రామిక ఉత్పత్తులకు కొనుగోలు మార్కెట్లుగా దిగజార్చటం సామ్రాజ్యవాదంలో ప్రధానంగా ఉంటుంది. ఇప్పుడైతే కాలుష్యకారక పరిశ్రమలను పెద్దఎత్తున తరలిస్తున్నారు. అన్ని వ్యవస్థలనూ సామ్రాజ్యవాదం తన అవసరాలకు అనుగుణంగా మార్చివేస్తుంది. రాజకీయాలు మారిపోతాయి. పండే పంటలు మారిపోతాయి. చేసే ఉత్పత్తులు మారిపోతాయి. భూములపై హక్కులు మారిపోతాయి. పాతవర్గాలు పోతాయి. కొత్త వర్గాలు పుట్టుకొస్తాయి. ఇక రైల్వేలు, పోర్టులు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఆధునిక విద్యా సౌకర్యాలు.. శాంతిభద్రతల స్థాపన లాంటివన్నీ సామ్రాజ్యవాద అవసరాల్లో భాగంగా కొంతమేరకు వస్తాయి. సామ్రాజ్యవాదం అహంకారపూరిత జాతీయవాదం చాలా సందర్భాల్లో పెనవేసుకునే ఉంటాయి. అమెరికా అగ్రస్థానంలో ఉండాలని పదేపదే వినిపిస్తున్న వాదనను పరిశీలిస్తే ఆ తరహా జాతీయవాదమే కనపడుతుంది. ఇతర దేశాల పట్ల అనుసరించాల్సిన మర్యాదలను విపరీత జాతీయవాదం పాటించదు. పన్నుల్లో అసంబద్ధత ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవటం ఆధునిక దౌత్యనీతి. ట్రంప్ హెచ్చరికలను చూస్తే ఆ దౌత్యనీతి ఛాయలు ఎక్కడా కనిపించవు. ఇంతపన్ను విధిస్తాం.. అంత పన్ను విధిస్తాం.. అనే ఏకపక్ష ప్రకటనలే మనం వింటున్నాం. అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాలనీ, గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామనీ, పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామనీ చేసే ప్రకటనలు సామ్రాజ్యవాద కాలాన్ని గుర్తుకు తెస్తాయి. దౌత్యపద్ధతులను, ఒప్పందాలను ఖాతరు చేయకపోవటం సామ్రాజ్యవాదంలో ఒక ప్రధాన లక్షణంగా ఉండేది. పరస్పర అంగీకారాల ద్వారా ఏర్పడిన సంస్థలను తప్పుపట్టటం, వాటి నుంచి వైదొలగటం ఆనాటి పోకడల్లో భాగమే. ప్రపంచ ఆరోగ్యసంస్థ నుంచీ ప్రపంచ పర్యావరణ ఒప్పందం నుంచీ తప్పుకోవటాన్ని ఇంకోలా అర్థం చేసుకోలేం. దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం జరగాలనీ దిగుమతులుఎగుమతులపై పన్నులు కనీస స్థాయిలో ఉండాలనీ ఆర్థిక సంస్కరణల పేరిట వివిధ దేశాలకు నిర్దేశించిందీ అమెరికా పాలకులే. ఇప్పుడు దానికి భిన్నంగా 19వ శతాబ్దంలో చేసినట్లు అధిక పన్నులను విధించి చౌక ఉత్పత్తులతో తమకు పోటీదారులుగా మారిన దేశాలను కట్టడి చేయాలనీ చూస్తున్నారు. చైనాతో వ్యవహరిస్తున్న తీరే దీనికి నిదర్శనం. పారిశ్రామిక విప్లవం తర్వాత ఇప్పటి ధనిక దేశాలన్నీ ఆనాటి

## మరికొన్ని గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు..

# రైతు భరోసా పథకానికి కావాల్సింది



హైదరాబాద్, జనవరి 24: రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. గతంలో ఈ పథకం అమలులో జరిగిన లోటు పాట్లను ప్రస్తుతం ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఈ పథకం పక్కా పకడ్బందీగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులోభాగంగా.. జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు ముహూర్తం ఖారారు చేసింది. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి రూ. 6000 చొప్పున పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. వ్యవసాయ శాఖ అందించిన తాజా గణాంకాల ప్రకారం.. వర్షాకాలంలో 1.49 కోట్ల ఎకరాలల్లో పంట సాగు అయినట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. ఇక దాదాపు 3 లక్షల ఎకరాలకుపైగా భూములు సాగు యోగ్యం కాదని తేల్చి.. వాటి సర్వే నెంబర్లను సైతం ప్రభుత్వం బ్లాక్ చేసింది. ఇక రైతు భరోసా అమలుకు రూ.8900 కోట్లు నిధులు అవసరమవుతాయని ఇప్పటికే ప్రభుత్వానికి ఆర్థిక శాఖ నివేదిక అందించింది. ఈ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన రైతులకు వ్యవసాయ శాఖ సూచించింది. అందుకోసం అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలంది. 2025, జనవరి 01వ తేదీ తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొంది. దరఖాస్తుదారుడి పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం చేసిన జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారాన్ని క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాల్సి సూచించింది.

### రైలు ప్రమాద బాధితులు.. నష్ట పరిహారం ఎలా క్లెయిమ్ చేసుకోవాలంటే..?

అయితే గతంలో పెట్టుబడి సహాయం వచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్ నెంబర్ ఏమైనా మార్పులుంటే.. కొత్త బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఖాతాకు సంబంధించిన జిరాక్స్ కాఫీని.. దరఖాస్తు ఫారమ్‌కు జత చేసి సమర్పించాల్సి ఉంటుంది. 2025, జనవరి 01 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్‌లో ఉన్న పట్టాదారుల డేటా.. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నుంచి పొందబడినదని.. డిజిటల్ సంతకం అయిన రైతులు ఈ పథకానికి అర్హులని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. అయితే గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని వివరించింది.

# కర్ణాటకలోని బళ్లారిలో ఓ వింత కేసు వెలుగులోకొచ్చింది.



లే ఆఫ్‌ల పేరిట ఈ మధ్య జాబ్ పోగొట్టుకుని రోడ్డున పడ్డారు ఎంతోమంది. పెద్ద పెద్ద కంపెనీలే ఆర్థిక మాంద్యం, కంపెనీ ఖర్చులు, నష్టాలు తగ్గించుకోవడం వంటి కారణాలతో హఠాత్తుగా పెద్ద మొత్తంలో ఉద్యోగులను తీసేశాయి. ఇదే తరహాలో కర్ణాటకలోని ఓ కంపెనీ 50 శాతం మందిని ఉద్యోగాల నుంచి తొలగించింది. అకారణంగా జీవనోపాధి పోవడంతో అప్పటికి ఆగ్రహం వ్యక్తం చేసినా తర్వాత చాలామంది వేరే ఉద్యోగం వెతుక్కున్నారు. ఇంకొందరు ఉద్యోగ ప్రయత్నాల్లో పడ్డారు. ఒకరు మాత్రం తన పొట్ట కొట్టిన కంపెనీపై ఎలాగోలా ప్రతీకారం తీర్చుకోవాలని విచిత్రమైన ప్లాన్ వేశాడు. ఉదయాన్నే డ్యూటీకి వచ్చిన ఉద్యోగులు ఆఫీసు కార్యాలయం ముందు అతడు చేసిన పని చూసి హడలిపోయారు. కంపెనీ జాబ్ నుంచి తీసేస్తే మాత్రం ఈ పని చేస్తారా ఎవరైనా.. అని అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంతకీ, ఏం జరిగిందంటే.. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ముందు ఈ ఘటన వెలుగుచూసింది. కార్యాలయం ముందు చేతబడికి సంబంధించిన ఆనవాళ్లు ఉండటం చూసి ఒక్కసారిగా ఆఫీసు సిబ్బంది, స్థానికులు షాక్‌కు గురయ్యారు. నివేదికల ప్రకారం,కార్యాలయ ప్రవేశ ద్వారం వద్ద అనేక విచిత్రమైన వస్తువులు ఉన్నాయి. వీటిలో ఒక నల్ల బొమ్మ, గోర్లు గుచ్చిన పెద్ద గుమ్మడికాయ, కొబ్బరి, నిమ్మ, కుంకుమ, ఎర్రటి వెర్మిలియన్ ఉన్నాయి. వీటితో పాటు తాయెత్తు ఉన్న సంచిలో కట్టిన కొబ్బరికాయ, ఒక మూతపై విచిత్రమైన చిహ్నాలు ఉన్నాయి.

### పూజలు చేసిన వారి జాడ లేదు

కార్యాలయంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ బ్లాక్ మ్యాజిక్ చేసిన వ్యక్తి కెమెరాకు చిక్కలేదు. సెక్యూరిటీ గార్డులు కూడా ఏం చెప్పలేకపోతున్నారు. దీంతో సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డుల కంటబడకుండా రహస్యంగా చేతబడి చేసిందెవరో పోలీసులకు అంతు చిక్కడంలేదు.

### ఉద్యోగుల తొలగింపే కారణమా..

కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్) ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ కారణంతో లేఆఫ్ కోసం జాబితా సిద్ధం చేసి 50 మందిని జాబ్ నుంచి తీసేసింది. ఈ నేపథ్యంలో కొంతమంది ఉద్యోగాల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అసంతృప్త ఉద్యోగుల్లో కొందరికి చేతబడిపై నమ్మకం ఉన్నట్లు సమాచారం. కంపెనీ ఉద్యోగులను తొలగించిన తర్వాతే ఈ సంఘటన జరగడంతో ఉద్యోగులే ఇందుకు కారణం అయ్యుంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

### రాజకీయ లబ్దిపై ఊహాగానాలు..

రాజకీయ లబ్ధి పొందేందుకు ఈ చేతబడి క్రతువు చేసి ఉండొచ్చనే వాదనలూ వినిపిస్తున్నాయి. అయితే, దీనికి సంబంధించి ఎలాంటి కచ్చితమైన ఆధారాలు లభించలేదు. ఈ ఘటన వెనక ఎవరు ఉన్నారో కనిపెట్టేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కాలంలో కూడా ఇలాంటి మూఢనమ్మకాలను ప్రజలు విశ్వసించడంపై స్థానికుల్లో చర్చ మొదలైంది

# వ్యాసుల తరువాత దాసులే...



మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... అద్భుతమైన సంగీతం, సరళమైన సాహిత్యం, ఆధ్యాత్మిక జ్ఞానాల అపూర్వ సంగమం. భౌతికమైన సంపదలకన్నా భక్తి తత్పరత, జ్ఞానం గొప్పవని బోధించిన ఆయన జననం... దైవ సంకల్పం. భగవంతుడి ఆజ్ఞ మేరకు... నారదుడు తాను రచించిన భక్తి సూత్రాలను ఆచరణలోకి తేవడానికి.... శ్రీనివాసనాయకుడుగా ఈ భూమి మీద అవతరించాడు. ధన సంపాదనే ధ్యేయంగా, లోభిత్వంతో... నవకోటి నారాయణుడిగా కోట్లకు పడగలెత్తిన శ్రీనివాస నాయకుడు.... ఒక చిన్న ఘటనతో భక్తి, జ్ఞాన, వైరాగ్యాలే అసలైన సిరిసంపదలని సమాజానికి తెలియజేసే పురందరదాసుగా మారాడు. జగన్నాటక సూత్రధారి అయిన శ్రీహరి... స్వయంగా బ్రాహ్మణ రూపంలో వచ్చినా, ఆయనను సామాన్య యాచకుడిగా భావించి, ఆరు నెలలపాటు వాకిలిలో నిలబెట్టాడు శ్రీనివాసనాయకుడు. ఆ తరువాత తన తప్పును తెలుసుకొని, విరక్త శిఖామణిగా మారాడు. శ్రీవ్యాసరాయల నుంచి సకల శాస్త్రార్థ ఉపదేశాలను పొందాడు, భక్తితో పాడి శ్రీకృష్ణునితో నాట్యం చేయించాడు.

### ఎవరి భాగ్యం గొప్పది?

కర్ణాటక శాస్త్రీయ సంగీత పితామహుడు అనిపించుకున్న పురందరదాసుకు, విజయనగర సామ్రాజ్యానికి ఎనలేని అనుబంధం. ఆయన కాలంలో శ్రీకృష్ణదేవరాయలు విజయనగర చక్రవర్తిగా పాలన సాగించేవాడు. తన రాజ్యంలో పేరుమోసిన వ్యాపారి ఒకరు... రాత్రికి రాత్రి సర్వస్వాన్ని దానం చేసి, హరిదాసుగా మారాడనీ, ఎన్నో దివ్యమైన తత్త్వాలు ఉపదేశిస్తున్నాడని, మహిమాన్వితుడని రాయలు విన్నాడు. ఆయనను స్వయంగా చూడాలని వ్యాసరాయల మఠానికి వచ్చాడు. వ్యాసరాయలు... పురందర, కనకదాసులతో భజనలో ఉన్నారు. రాయలు దేవాలయ మండపంలో కూర్చున్నాడు. పూజలో, భజనలో లీనమై, భావసమాధిలో మునిగిపోయిన వారు అతని రాకను గమనించలేదు. ఆ తాదాత్మ్యత నుంచి బయటకు వచ్చిన తరువాత... రాయలను కుశల ప్రశ్నలు వేశారు. తన సుకృతం వల్ల యతులను, హరిదాసులను చూసే భాగ్యం కలిగిందని, పురందరదాసు వృత్తాంతం విని వచ్చానని రాయలు తెలిపాడు. తరువాత పురందరదాసును తనతోపాటు ఏకాంతానికి తీసుకువెళ్ళి, ఆయన అనుభవాలన్నీ విన్న రాయలు భక్తితో, ఆనందంతో పరవశుడయ్యాడు. అప్పుడు పురందరదాసు వైరాగ్యాన్ని వినోదంతో మిశ్రమం చేసి... 'నిమ్మ భాగ్య దొడ్డదో, నమ్మ భాగ్య దొడ్డదో?' (మీ భాగ్యం గొప్పదా? మా భాగ్యం గొప్పదా?) అంటూ భగవన్నామ సంకీర్తన చేశాడు. "రాజ్య సంపదకు చోరులు, శత్రువుల భయం ఉంటుందేమో కానీ... మా రామ నామ సంపదకు ఎలాంటి భయం లేదు. ధాన్యం, బెల్లం, నెయ్యి లాంటి సరుకులు చెడిపోతాయేమోననే చింత ఉండవచ్చు, 'హరినామామృతం' అనే సరుకు విషయంలో ఏ చింతా ఉండదు. మీ భాగ్యం లక్ష్మీదేవి అయితే... మా భాగ్యం నారాయణుడు. మన అందరి భాగ్యం పురందర విఠలుడు" అని పాడాడు. రాయలు పరమానందం చెంది... పురందరదాసును సత్కరించాడు. రాయలు ఇచ్చిన ఆభరణాలను, వస్త్రాలను, కానుకలను పేదలకు పురందరదాసు దానం ఇచ్చాడు. ఇది తెలుసుకున్న శ్రీకృష్ణదేవదాయలు బాధ పడగా... "కృష్ణరాయా! వాటిని నేను అలంకరించుకుంటే హరికి ప్రీతిపాత్రం కాదు. అందుకే వాటిని ఆ హరికే సమర్పించాను" అని వివరించాడు. దీనితో రాయలుకు పురందరదాసు మీద గౌరవం మరింత పెరిగింది.

### అంతటా నెలకొన్న దేవుడొక్కడే...

'మానవ జన్మ దొడ్డదో' అనే కృతిలో మానవజన్మ విశిష్టతను అందరూ తెలుసుకోవాలనీ, దాన్ని వృథా చేసుకోవద్దనీ పురందరదాసు హెచ్చరిస్తారు. ఆయన కీర్తనలలో వైవిధ్యం ఊహాతీతం. భక్తి, విరక్తి, లాలిపాటలు, దేవతా/ క్షేత్ర వర్ణన, వ్యాపారం, సామాజిక బాధ్యత, విమర్శ... ఇలా అన్ని అంశాల గురించీ ఆయన కీర్తనలు ఉంటాయి. ఒకసారి కొంతమంది ముస్లిం యువకులు ఆయనను ఉరుసుకు ఆహ్వానించి దేవునిమీద పాట పాడమని కోరినప్పుడు... అంతటా నెలకొని ఉన్న దేవుడు ఒకడే అంటూ 'ఖ్లాహుస్సేన్ బాహుస్సేన్ ' అనే కీర్తనలో దశావతార స్తుతి చేసి, అక్కడ ఉన్న ముస్లింల మనసును గెలిచారు. పరమత సహనం ఆవశ్యకతను తెలియజేశారు. పురందరదాసు రచించిన కృతుల గొప్పదనం ఎంతటిదంటే 'వ్యాసుల (వ్యాసభగవానులు) తరువాత దాసులే' అని ఆయన ప్రసిద్ధి చెందారు. వ్యాసరాయలవారు... శ్రీమధ్వాచార్యుల సర్వమూల గ్రంథాలతోపాటు... పురందరదాసు కృతులను వ్యాసపీఠం మీద ఉంచి... రెండిటికీ సమానమైన గౌరవం ఇచ్చేవారు.ఆయన సాహిత్య ఔన్నత్యానికి ఇది నిదర్శనం.

### కర్ణాటక సంగీతానికి పునాది

సాక్షాత్తూ నారదుడే పురందరదాసు అయినందున ఆయన సంగీత స్థాయి అనుపమానంగా ఉంటుంది. ఆ కాలంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందే విద్యార్థులకు వ్యవస్థీకృతమైన పద్ధతి ఉండేది కాదు. పదిహేనవ మేళకర్త రాగమైన మాయామాళవగౌళ రాగాన్ని... ఆదిరాగంగా చేసుకొని, సంగీత శిక్షణ కోసం దాన్ని సిద్ధపరిచారు. విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా... మలహరి రాగంలో పిళ్ళారి గీతాలు రచించారు. ఈ విధంగా కర్ణాటక సంగీతానికి భద్రమైన పునాది వేసి, దాని మీద సుస్థిరమైన కట్టడాన్ని పురందరదాసు నిర్మించారు. ప్రతి సంవత్సరం పుష్య మాస అమావాస్యనాడు వచ్చే వారి పుణ్యతిథిని సద్భక్తులందరూ అత్యంత వైభవంగా జరుపుకొని పునీతులవుతారు. దాసశ్రేష్టుడైన పురందరదాసు నామస్మరణతో అభీష్టాలు నెరవేరుతాయనేది భక్తుల విశ్వాసం.

# బరువులతో బరువు తగ్గొచ్చా! దీంట్లో నిజమెంత?

ప్రశ్న: సన్నబడాలంటే వ్యాయామం చేయాలి అని వైద్యులంటున్నారు. నా వయసు 40 ఏళ్లు. ఈ వయసులో నేనెలాంటి వ్యాయామాలను ఎంచుకోవచ్చు. జిమ్‌లో ఎలాంటి వ్యాయామాలు చేయవచ్చు. ఎలాంటి నియమాలు పాటించాలి?

**- ఓ సోదరి, హైదరాబాద్.**

బిగినర్స్ ఒకేసారి ఎక్కువ తీవ్రతతో కూడిన వ్యాయామాలను ఎంచుకోకూడదు. మొదట వార్మప్ చేసి, తర్వాత కార్డియో వ్యాయామాలు చేయాలి. తర్వాత శరీర తత్వం, వయసు, వ్యాయామ అనుభవం, ఆరోగ్య సమస్యలను బట్టి వెయిట్ ట్రైనింగ్ చేయవలసి ఉంటుంది. పాతికేళ్ల నుంచి 30 ఏళ్ల మధ్య ఉన్న వాళ్లు నేరుగా బరువులతో కూడిన వ్యాయామాలు చేసేయవచ్చు. కానీ 40 ఏళ్లు దాటిన వాళ్లు కార్డియో తర్వాత, నెమ్మదిగా దశల వారీగా వెయింట్ ట్రైనింగ్ మొదలు పెట్టుకోవాలి.

## బరువులతో బరువు తగ్గవచ్చు

మహిళలు వెయిట్ ట్రైనింగ్ చేస్తే కండలు పెరిగిపోతాయనేది అపోహ మాత్రమే! వెయిట్ ట్రైనింగ్‌తో బాడీ టోన్ అవుతుంది. బాడీ బిల్డ్ అవదు. తక్కువ బరువులతో చేసే వ్యాయామాలతో అదనపు కొవ్వులు కరిగి, ఫిట్‌నెస్, స్ట్రెంగ్త్ పెరుగుతాయి. దాంతో మహిళలు బరువు తగ్గడంతో పాటు ఇంట్లో పనులను కూడా తేలికగా చేసుకోగలుగుతారు. అలాగే వెయిట్ ట్రైనింగ్‌తో ఎముకలు కూడా బలపడతాయి. 40 ఏళ్లు పైబడిన వాళ్లు, రెండు నుంచి ఐదు కిలోల బరువులతో వ్యాయామాలు చేయాలి.

## డైట్ ఇలా...

వ్యాయామం ముందు వార్మప్, వ్యాయామం తర్వాత స్ట్రెచింగ్ చేయడం కీలకం. వీటితో శరీరం ఫ్లెక్సిబుల్‌గా మారుతుంది. అలాగే బరువు తగ్గడానికి పిండి పదార్థాలు తక్కువగా, మాంసకృత్తులు ఎక్కువగా తినాలి. అలాగే ప్రొటీన్ పౌడర్లు కూడా వాడుకోవచ్చు. అలాగే వ్యాయామానికి గంట ముందు గుడ్లు, బ్రౌన్ బ్రెడ్ లాంటి స్నాక్స్ తీసుకోవాలి. భారీ భోజనం తినవలసి వస్తే, వ్యాయామానికి మూడు నుంచి నాలుగు గంటల ముందే తినేయాలి. వ్యాయామం తర్వాత ఐదు నుంచి పది నిమిషాల పాటు ఆగి ఆహారం తీసుకోవాలి. ఐసొలేట్ ప్రొటీన్, కాన్‌సెంటేట్ ప్రొటీన్లలో వెయిల్‌లాస్ కోసం ఐసొప్రొటీన్ తీసుకోవచ్చు.

# ఆరోగ్యానికి భరోసానిచ్చే అరటిపండు..

అనేక పోషకాలతో నిండిన అరటిపండు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఎనర్జీ బూస్టర్ గానూ పనిచేస్తుంది. దీనిని రోజూ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండు పొటా షియం, మెగ్నీ షియం, విటమిన్ బి6, ఫాస్ఫరస్ వంటి విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. జీర్ణశక్తిని బలోపేతం చేయడంతోపాటు ఎముకల బలానికీ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ ముందు ఉంటుంది. బరువుతోపాటు రక్తంలో చక్కెరనూ నియంత్రణలో ఉంచుతుంది. అయితే.. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అరటిపండు.. కొందరికి అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది. అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా బాధితులూ.. అరటిపండుకు దూరంగా ఉంటేనే మంచిది. అలాంటివారు అరటిపండు తింటే.. అలర్జీ రియాక్షన్స్ ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా అరటిపండును మితంగానే తీసుకోవాలి. ఎక్కువగా తింటే.. మలబద్ధకం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, కడుపుబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశమూ ఉంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు అరటిపండును ఎక్కువగా తినకూడదు. ఇందులో పొటాషియం అధికంగా లభిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే.. మూత్రపిండాలకు పొటాషియాన్ని విసర్జించడం కష్టమైపోతుంది. అరటిపండులో ఉండే పొటాషియం.. బీపీ బాధితులకు చేటు చేస్తుంది. అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ పండును తినకుంటేనే మంచిది. అధిక బరువుతో బాధపడేవారు, బరువు తగ్గుదామని అనుకునేవారు కూడా అరటిపండును ఎక్కువగా తినకూడదు. అరటిపండులో ఫ్రక్టోజ్ ఎక్కువ. దీంతో.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. అవి కొవ్వుగా మారి.. మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అరటిపండులో చక్కెర శాతం ఎక్కువ. అందువల్ల.. మధుమేహ రోగులకు ఇది అంతగా మేలు చేయదు. కాబట్టి, డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు దీన్ని పక్కనపెట్టడమే మంచిది.

# గుడ్డు మొత్తం తింటున్నారా.. తెల్లసొన మాత్రమేనా..

పిడికెడంత కూడా ఉండని గుడ్డు పోషకాల గని. తక్కువ ధరలో ప్రొటీన్లు పుష్కలంగా అందించే ఏకైక ఆహారం ఇదే. అదీగాక చాలా మందికి ఎగ్ ఫేవరెట్. కానీ, ఒక్కొక్కరు ఒక్కోలా తినడానికి ఇష్టపడతారు. కొందరికి మొత్తం తినటం నచ్చితే.. ఇంకొంతమంది గుడ్డులోని తెల్ల భాగాన్ని మాత్రమే తింటారు. నిజానికి, గుడ్డులోని తెల్లసొన మరియు పచ్చసొన రెండూ మీ శరీరానికి మేలు చేస్తాయి. గుడ్డులోని పచ్చసొనలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుందని తినడం మానేస్తారు. మరి, గుడ్డు పూర్తిగా తినటం మంచిదా? తెల్లసొన మాత్రమే తినాలా? ఈ విషయం గురించి పోషకాహార నిపుణులు ఏమని చెబుతున్నారో తెలుసుకుందాం. ఒక గుడ్డులో 6 గ్రాముల ప్రొటీన్, 5 గ్రాముల కొవ్వు ఉంటుంది. ఇది తింటే శరీరానికి 72 కేలరీలు దక్కుతాయి. మొత్తం గుడ్డు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.. మొత్తం గుడ్డులో విటమిన్ ఎ, డి, ఇ లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ కళ్లకు, ఎముకల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి ఎంతో అవసరం. ఇందులోని విటమిన్ 12, ఫోలేట్ లక్షణాలు ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి, మెదడు మెరుగైన పనితీరుకు సహాయపడతాయి. ఐరన్, జింక్ గుడ్డులో సమృద్ధిగా ఉంటుంది. ఈ ఖనిజాలు ఆక్సిజన్ రవాణాలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మెదడు అభివృద్ధికి, కాలేయం సక్రమంగా పనిచేయడానికి గుడ్లలో ఉండే కోలిన్ చాలా అవసరం. గుడ్డులోని ప్రొటీన్లు కండరాల నిర్మాణానికి, కోలుకోవడానికి అద్భుతంగా పనిచేస్తాయి. దీంట్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి హార్మోన్ల సమతుల్యతను కాపాడి శరీర బలాన్ని పెంచుతాయి. గుడ్డ తెల్లసొనలో ఫ్యాట్ శాతం దాదాపు సున్నా. ప్రొటీన్ 3.6 గ్రాములు. ఇది మాత్రమే తినేవారికి 17 కెలోరీలు లభిస్తాయి. ఎగ్ వైట్ తింటే కలిగే ప్రయోజనాలు.. విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు గుడ్డులోని తెల్లసొనలో తక్కువ పరిమాణంలో ఉంటాయి. గుడ్డులోని తెల్లసొనలో రిబోఫ్లావిన్ ఉంటుంది. ఇది ఎనర్జీ లెవల్స్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాలరీలను తక్కువగా తీసుకోవాలని కోరుకునేవారికి తెల్లసొన ఆరోగ్యకరమైన ఎంపిక. తెల్లసొన మాత్రమే తినేవారికి ఇందులోని స్వచ్ఛమైన ప్రొటీన్లు అదనపు కొవ్వు లేకుండా మీ కండరాలను దృఢంగా చేస్తాయి. గుడ్డులోని తెల్లసొనలో కొలెస్ట్రాల్ ఉండదు. కాబట్టి కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలని ప్రయత్నించే వారికి ఎగ్ బెస్ట్ ఛాయిస్.

మొత్తం గుడ్డు తెల్లసొన :

పోషకాలు, శక్తి అధికంగా ఉండే ఆహారాన్ని కోరుకునే వారికి సంపూర్ణ గుడ్లు ఆరోగ్యకరమైన ఎంపిక. మొత్తం గుడ్డులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అయితే, కొలెస్ట్రాల్ తగ్గించుకునేందుకు తక్కువ ఫ్యాట్, అధిక ప్రొటీన్ కావాలంటే తెల్లసొన మాత్రమే తినండి.

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా..
# ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు



మనిషి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## దాహం పెరుగుతుంది

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

## నోటి దుర్వాసన దీని లక్షణమే..

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

## మలబద్ధకం

ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

## ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

## ఒంటి నొప్పులు..

ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీస్కుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# రక్తహీనత సమస్య ఉందా..
# వీటిని తింటే రక్తం ఎక్కువగా తయారవుతుంది..!



ప్రస్తుతం చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రక్తహీనత వచ్చేందుకు పోషకాహార లోపమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. పోషకాలు లేని ఆహారాన్ని తింటున్నందునే చాలా మందిలో రక్తం తగినంతగా ఉండడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం సమస్య చాలా మందికి వస్తోంది. అలాగే ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం అయ్యే విటమిన్ బి12 కూడా చాలా మందిలో లోపిస్తోంది. ఇది కూడా రక్తహీనతకు కారణం అవుతోంది. ఈ క్రమంలోనే కేవలం ఐరన్ మాత్రమే కాకుండా విటమిన్ బి12 ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక రక్తహీనత తగ్గాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

## జున్ను, బ్రౌన్ రైస్..

జున్ను నుంచి మనకు విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. కనుక జున్ను పాలు లభించే అసలు విడిచిపెట్టకుండా తీసుకోండి. జున్నును విటమిన్ బి12కు గొప్ప వనరుగా చెప్పవచ్చు. అదేవిధంగా పాలు, పనీర్‌తోపాటు ఇతర పాల ఉత్పత్తుల్లోనూ విటమిన్ బి12 అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌ను ఎక్కువగా తినాలి. బ్రౌన్ రైస్‌లోనూ మనకు విటమిన్ బి12 సమృద్ధిగానే లభిస్తుంది. ప్రస్తుతం చాలా మంది తెల్ల అన్నాన్ని ఎక్కువగా తింటున్నారు. దీన్ని తినడం వల్ల బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ బారిన కూడా పడుతున్నారు. కనుక బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ బి12 రక్తం తయారయ్యేందుకు దోహదపడుతుంది. అలాగే పలు ఇతర పోషకాలు కూడా మనకు లభిస్తాయి.

## పాలకూర జ్యూస్..

రక్తహీనత అధికంగా ఉన్నవారు రోజూ పాలకూరతో జ్యూస్ తయారు చేసి 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పాలకూర ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తకణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా రక్తహీనత నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే దీని ద్వారా ఐరన్ కూడా మనకు ఎక్కువగానే లభిస్తుంది. కనుక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగుతుంటే రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

## దానిమ్మ పండ్లు..

దానిమ్మ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటే రక్తం అధికంగా తయారవుతుంది. లేదా ఈ పండ్ల జ్యూస్‌ను అయినా సరే రోజుకు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ గుప్పెడు కరివేపాకులను దంచి ఆ మిశ్రమాన్ని మజ్జిగలో కలిపి తీసుకుంటుండాలి. దీంతో రక్తాన్ని పెంచుకోవచ్చు. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారయ్యేలా చేసేందుకు గాను తోటకూర కూడా ఎంతగానో పనిచేస్తుంది. తోటకూరతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగవచ్చు. లేదా తోటకూరను కూరగా వండుకుని తింటుండాలి. దీంతో రక్తం తయారవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల విటమిన్ బి12 ఇంకా ఐరన్‌ను పొందవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడతారు.

# ఈ వంటింటి చిట్కాలతో.. ఎసిడిటీ క్షణాల్లో మాయం..



ఎసిడిటీ అనేది భారతదేశంలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధానమైన జీర్ణ సమస్య. కడుపులో యాసిడ్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు సంభవించే ఒక సాధారణ జీర్ణ సమస్య, ఇది గుండెల్లో మంట, ఛాతీ నొప్పి, అజీర్ణం ఉబ్బరం, వాంతులు వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఎసిడిటీ సమస్య ఉన్నవారిలో గొంతులోకి యాసిడ్ తన్నుకొస్తుంది. ఈ కారణంగా ఆహారం సరిగా తీసుకోలేరు. విశ్రాంతి తీసుకోవాలన్నా ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో పదే పదే మందులు వేసుకునే బదులు.. ఎసిడిటీ నుంచి బయటపడేందుకు హోం రెమెడీస్‌ను ప్రయత్నించడం మంచిది. ఇంట్లో ఉండే వస్తువులతోనే కడుపు ఉబ్బరం ఎలా దూరం చేసుకోవచ్చో ఈ కథనంలో తెలుసుకుందాం..

### ఎసిడిటి సమస్యకు కారణాలు:

1. అతిగా తినడం లేదా స్పైసీ/కొవ్వు పదార్థాలు తినడం 2. ఒత్తిడి, ఆందోళన 3. పేలవమైన జీర్ణక్రియ 4. కెఫిన్ లేదా ఆల్కహాల్ తీసుకోవడం 5. ధూమపానం

ఇంట్లో ఉపయోగించే ఈ కొన్ని వస్తువులను వాడటం వల్ల ఎసిడిటీ సమస్య నుంచి తక్షణమే ఉపశమనం పొందవచ్చు.

1. అల్లం: అల్లంలో సహజసిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి ఎసిడిటీని తగ్గించడంలో సహాయపడతాయి. తాజా అల్లాన్ని వేడి నీటిలో వేసి అల్లం టీ తయారు చేసుకోండి. రుచికి తేనె లేదా నిమ్మకాయ కలుపుకోండి. రోజుకు 2-3 సార్లు త్రాగితే చాలు. ఎసిడిటీ సమస్య ఇట్టే దూరమవుతుంది. 2. అలోవెరా జ్యూస్: భోజనం తర్వాత 1/2 కప్పు కలబంద రసం తాగటం అలవాటు చేసుకోండి. ఎందుకంటే, అలోవెరా జ్యూస్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరిచేందుకు సహకరిస్తాయి. మీరు దీన్ని స్మూతీస్ లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు 3. బేకింగ్ సోడా: బేకింగ్ సోడా కడుపులోని యాసిడ్‌ని తటస్థం చేసి ఎసిడిటీ నుంచి త్వరిత ఉపశమనాన్ని అందిస్తుంది. ఒక టీస్పూన్ బేకింగ్ సోడాను 1/2 కప్పు నీటితో కలపండి. భోజనం తర్వాత లేదా మీకు ఎసిడిటీ వచ్చినట్లు అనిపిస్తే ఈ ద్రావణాన్ని తాగాలి. 4. చల్లని పాలు: చల్లని పాలు కడుపులోని యాసిడ్‌ని చల్లబర్చేందుకు సహాయపడతాయి. భోజనం చేసిన తర్వాత లేదా మీకు ఎసిడిటీ వచ్చినప్పుడ ఒక గ్లాసు చల్లని పాలు తాగితే వెంటనే ఫలితం కనిపిస్తుంది. 5. అరటిపండు: అరటిపండ్లు సహజసిద్ధమైన యాంటీయాసిడ్. భోజనం తర్వాత లేదా కడుపు ఉబ్బరంగా అనిపించినపుడు ఒక అరటిపండు తినండి. 6. జీలకర్ర, సోంపు గింజలు: జీలకర్ర జీర్ణక్రియ చక్కదిద్దేందుకు, ఎసిటిడీని నివారించేందుకు అద్భుత ఔషధం. ఒక టీస్పూన్ జీలకర్ర లేదా సోంపు గింజలను 1/2 కప్పు నీటిలో వేసుకుని భోజనం తర్వాత, ఎసిడిటీ వచ్చినప్పుడు తాగితే ఉపశమనం లభిస్తుంది. 7. నిమ్మరసం : నిమ్మరసం జీర్ణక్రియను ప్రేరేపిస్తుంది. ఎసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. అర కప్పు నీటిలో 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసుకుని భోజనం తర్వాత లేదా ఎసిడిటీ సమస్య వచ్చినప్పుడు తాగండి. 8. గ్రీన్ టీ : రోజుకు 2-3 కప్పుల గ్రీన్ టీ తాగితే ఇన్‌ఫ్లమేషన్, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. మీరు రుచికి తేనె లేదా నిమ్మకాయను కూడా జోడించవచ్చు 9. పెరుగు : రోజుకు 1 కప్పు పెరుగు తినటం అలవాటు చేసుకోండి. ఇందులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియను ఉత్తేజపరిచేందుకు, ఎసిడిటీని తగ్గించేందుకు ఉపయోగపడతాయి. రుచికి తేనె లేదా పండ్లను కూడా పెరుగులో కలుపుకుని తీసుకోవచ్చు.

### అదనపు చిట్కాలు

1. భోజనం ఇలా తినండి : తక్కువ మొత్తంలో భోజనం తినడం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడిని తగ్గుతుంది. తద్వారా ఎసిడిటీ సమస్య అదుపులోకి వస్తుంది. 2. స్పైసీ లేదా ఫ్యాటీ ఫుడ్స్ : ఇవి ఎసిడిటీని ప్రేరేపిస్తాయి. కాబట్టి, ఇవి తినటం మానేస్తే మంచిది. 3. హైడ్రేటెడ్‌గా ఉండండి : టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి, ఎసిడిటీని తగ్గించడానికి రోజంతా నీరు పుష్కలంగా త్రాగాలి. 4. ఒత్తిడి : ఒత్తిడి అసిడిటీని పెంచుతుంది. కాబట్టి, ధ్యానం లేదా శ్వాస ప్రక్రియల ద్వారా ఒత్తిడిని తగ్గించే పద్ధతులు ప్రాక్టీస్ చేయండి. 5. వ్యాయామం: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఎసిడిటీ సమస్య తొలగిపోతుంది. ఒక్క విషయం గుర్తుంచుకోండి. మీరు నిరంతరం తీవ్రమైన ఎసిడిటీతో బాధపడుతుంటే సరైన రోగ నిర్ధారణ, చికిత్స కోసం వెంటనే వైద్యులను సంప్రదించండి.

# రోజూ పరగడుపునే అల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలా..?



భారతీయులు ఎంతో కాలం నుంచి అల్లంను తమ రోజువారి ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. అల్లాన్ని ఎక్కువగా మసాలా వంటకాలను చేసేందుకు ఉపయోగిస్తారు. అలాగే అల్లం టీ పెట్టుకుని కూడా తాగుతుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. అల్లాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగుతుండాలి. చాలా మంది ఉదయం కాఫీ, టీలను సేవిస్తుంటారు. వాటికి బదులుగా అల్లం నీళ్లను తాగాలి. ఇలా అల్లం నీళ్లను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను తగ్గించడంలో, శరీరాన్ని రక్షించడంలో అల్లం నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ఈ క్రమంలోనే రోజూ ఉదయం అల్లం నీళ్లను తాగుతుంటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

## గుండె పోటు రాదు..

అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. అల్లం నీళ్లను రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ సైతం తగ్గుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది.

## జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట తగ్గుతుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అయి కణాలు రక్షించబడతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

## సీజనల్ వ్యాధులు..

అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా అల్లం నీళ్లను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి అల్లం ఘాటు పడదు. దీన్ని తాగలేరు. అలాంటి వారు అల్లం నీటిలో తేనె కలిపి తాగవచ్చు. ఇలా రోజూ అల్లం నీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# ఫ్రిజ్‌లో అన్నం ఎన్ని రోజులు నిల్వ చేయాలో తెలుసా..

ఎంతమందికి ఎంత అన్నం వండాలనేది మనలో చాలామందికీ తెలీదు. ఒకవేళ కొలత ప్రకారమే చేసినా ఎవరో ఒకరు తినటం మానేస్తే మిగిలిపోతుంటుంది. ఇది ప్రతిఒక్కరి ఇంట్లో రోజూ జరిగేదే. కూరలు, పచ్చళ్లు లాంటివి మిగిలిపోతే ఫ్రిజ్‌లో పెట్టి తర్వాత వేడి చేసుకుని తిన్నా ఏం కాదు. కానీ, అన్నం అలా తినటం చాలా కష్టమైనా బయట పడేయలేక మరుసటి రోజైనా తినొచ్చని ఫ్రిజ్‌లో పెట్టేస్తుంటారు. పనిలో పడి ఆ విషయం మర్చిపోతుంటారు చాలామంది. కొన్ని రోజుల తర్వాత అకస్మాత్తుగా మిగిలిపోయిన అన్నం ఫ్రిజ్‌లో ఉంచినట్లు గుర్తొస్తుంది. తీసి చూస్తే బాగున్నట్టే కన్పించేసరికి ఈ అన్నం బాగుందా? చెడిపోయిందా? అనే ప్రశ్న తలెత్తవచ్చు. మరి, వండిన అన్నాన్ని ఫ్రిజ్‌లో ఎన్ని రోజులు నిల్వ చేయాలి? ఎన్నిసార్లు వేడి చేసుకుని తినాలి? లేకపోతే ఏమవుతుంది అనే విషయాలు తెలుసుకుందాం.. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం కచ్చితంగా ఇన్ని రోజులా పాడవకుండా ఉంటుందని గ్యారెంటీగా చెప్పలేం. ఎందుకంటే, చాలామంది ఎప్పుడో ఉదయం వండిన అన్నం సాయంత్రానికి ఫ్రిజ్‌లో పెట్టేస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. అలా అని కాస్త వేడిగా ఉన్నప్పుడే పెట్టడమూ కరెక్ట్ కాదు. వండిన కాసేపటికి చల్లబడిందని నిర్ధారించుకున్నాకే అన్నం రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి.



## అన్నం మళ్లీ వేడి చేస్తే?

చాలా సార్లు వేడి చేసిన అన్నం తర్వాత గట్టిపడుతుంది. అటువంటి పరిస్థితిలో పూర్తిగా వేడిగా అయ్యేలా చూసుకోండి. రెండుసార్లకు మించి అన్నం వేడి చేస్తే విషపూరితం అవుతుంది.

## అన్నం సరిగ్గా నిల్వ చేయడానికి చిట్కాలు :

ఫ్రిజ్‌లో నిల్వ చేయడానికి ముందు అన్నాన్ని పూర్తిగా చల్లబరచండి. వేడి వేడి అన్నాన్ని ఫ్రిజ్‌లో నిల్వ ఉంచడం వల్ల తేమ పెరిగి బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. ఎల్లప్పుడూ అన్నం గాలి చొరబడని బాక్స్ లేదా జిప్‌లాక్ బ్యాగ్‌లో ఉంచండి. తద్వారా తేమ, గాలి ప్రవేశించలేవు. అన్నం వండిన తర్వాత ఎంత త్వరగా ఫ్రిజ్‌లో ఉంచితే అంత మంచిది. 1-2 గంటలకు మించకుండా చూసుకోండి. నాలుగైదు రోజులకు మించితే మిగిలిన ఆహారాలు పాడయ్యే ప్రమాదముంది. మీరు అన్నం ఎక్కువ రోజులు నిల్వ చేయాలనుకుంటే ఫ్రీజర్‌లో ఉంచండి. ఇందులో 8 నెలల వరకూ నిల్వ ఉంటుంది. నిల్వ చేసిన ఆహారం మంచిది కాదనే విషయం

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710